విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

ఆదివారం 19 జనవరి 2025 8 పేజీలు

అంబేద్కర్‌ను అవమానించడమంటే...
రాజ్యాంగాన్ని అవమానించడమే

అమిత్ షా క్షమాపణలు చెప్పాలి : సీపీఐ గుంటూరు జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గత పార్లమెంట్ సమావేశాల్లో అంబేద్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన అవమానకర వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పాలని వామపక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. ఈ నెల 19న కేంద్ర హోంమంత్రి అమిత్ షా విజయవాడ పర్యటన నేపథ్యంలో 'గో బ్యాక్ అమిత్ షా' అంటూ గుంటూరు శంకర్ విలాస్ సెంటర్‌లో శనివారం వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. సీపీఐ గుంటూరు జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్, సీపీఎం నగర కార్యదర్శి కె.నళినీ కాంత్, సీపీఐ(ఎంఎల్) ప్రజాపోరు నాయకులు -మిగతా 2 లో ...

లక్ష్యం 'స్వర్ణాంధ్ర'

'స్వచ్ఛఆంధ్ర'లో మంత్రి కొల్లు రవీంద్ర

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో శనివారం స్థానిక 3వ డివిజన్ మాచవరం లో నిర్వహించిన స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. ప్రతి నెల మూడవ శనివారాన్ని స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర పాటించాలని ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మొక్కలు నాటి అనంతరం ప్రభుత్వ బీసీ కళాశాల బాలుర వసతి గృహం వద్ద చీపురు పట్టి శుభ్రం చేశారు. మానవహారంగా ఏర్పడిన వారితో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మంచి ఆలోచనలు, ఆరోగ్యవంతమైన శరీరం, స్వచ్ఛమైన వాతావరణం, ఇంటి దగ్గర, పనిచేసే చోట పరిశుభ్రతగా ఉండటంతో మన రాష్ట్రాన్ని స్వర్ణ ఆంధ్రగా తీర్చిదిద్దుకుందామని సీఎం నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన పిలుపు మేరకు స్వచ్ఛత వైపు ముందడుగు వేద్దామని, ప్రతి పౌరుడు -మిగతా 2 లో ...

భవన నిర్మాణ సంక్షేమ బోర్డును
పునరుద్ధరించండి

విశాలాంధ్ర-పెదకాకాని : భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరిస్తామని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని తక్షణమే -మిగతా 2 లో ...

ఎన్టీఆర్‌కు ఘన నివాళి

-తెలుగువారి ఆత్మ గౌరవ ప్రతీక... నెట్టెం

విశాలాంధ్ర-విజయవాడ: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ సీఎం నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ జిల్లా పార్టీ ఆధ్వర్యంలో శనివారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా -మిగతా 2 లో ...

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతివరప్రసాద్

విశాలాంధ్ర-దుర్గి : గ్రామాల్లో పేదలకు మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు ఇళ్లస్థలాలు ఇవ్వాలని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి ఎ.మారుతి వరప్రసాద్ అన్నారు. సీపీఐ వంద వసంతాల వేడుక మండల కేంద్రమైన దుర్గిలో మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ సెంటర్‌లో సీపీఐ పతాకాన్ని ఆయన -మిగతా 2 లో ...

ప్లాస్టిక్ రహిత జీవనానికి అలవాటు పడాలి

ఎంపి కేశినేని శివనాథ్(చిన్ని)

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ప్లాస్టిక్ రహిత జీవన విధానాన్ని అలవాటు చేసుకుని ప్లాస్టిక్ ముప్పు నుండి జిల్లాకు విముక్తి కల్పిద్దామని, ప్రజారోగ్యానికి పరిశుభ్రతే మూల కారణమని 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ్ దివస్'తో పచ్చదనం-పరిశుభ్రతలో అగ్రగామిగా నిలుపుదామని ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) అన్నారు. స్వచ్ఛఆంధ్ర-స్వచ్ఛ్ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఎంపీ, జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ గొల్లపూడి పంచాయతీ ఆధ్వర్యంలో -మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

అంబేద్కర్‌ను అవమానించడమంటే...

రాజ్యాంగాన్ని అవమానించడమే

ఉల్లిగడ్డ నాగేశ్వరరావు, పి.కోటేశ్వరరావులు మాట్లాడుతూ అంబేద్కర్‌ను అవమానించడం అంటే రాజ్యాంగాన్ని అవమానించటమేనని, ఈ వ్యాఖ్యలు అమిత్ షా అహంకార వైఖరిని తెలియ జేస్తుందని విమర్శించారు. అమిత్ షా తన వ్యాఖ్యలు ఉపసంహరించుకోకపోతే ప్రజాక్షేత్రంలో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి కోటా మాల్యాద్రి, ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేడా హనుమంతరావు, నగర కార్యవర్గ సభ్యులు ఆకిటి అరుణ్ కుమార్, రావుల అంజిబాబు, జి.సురేష్ బాబు, చల్లా మరియాదాసు, జి.లక్ష్మి, నగర సమితి సభ్యులు బీవీఆర్, పి.జగన్నాధం, దుపాటి రత్నం, వలి, దుర్గారావు, సురేష్, సీపీఎం జిల్లా నాయకులు ఎల్.అరుణ, ఎంఏ చిష్టీ, వామపక్ష నాయకులు బి.సత్యనారాయణ, షేక్ ఖాశిం వలి, షేక్ బాషా, షేక్ ఖాశిం షహీద్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యం 'స్వర్ణాంధ్ర'

మూడవ శనివారాన్ని స్వచ్ఛ ఆంధ్రగా పాటించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దామన్నారు. రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర ద్వారానే స్వర్ణాంధ్ర సాధ్యమని, ప్రతి ఒక్కరూ 3వ శనివారాన్ని స్వచ్ఛ ఆంధ్రగా పాటించాలని విజ్ఞప్తి చేయడంతో పాటు మొక్కలు నాటారు. అనంతరం మంత్రి కొల్లు రవీంద్ర కూటమి నాయకులతో కలిసి మాజీ సీఎం నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా జడ్పీ ఆవరణలో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో నగరపాలక సంస్థ కమిషనర్ బాపిరాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ, కార్పొరేటర్లు, వివిధ వార్డుల ఇన్చార్జ్‌లు, స్థానిక కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించండి

అమలు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం(ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షులు పుప్పాల సత్యనారాయణ(బుజ్జి) కోరారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమానికి గుంటూరు జిల్లా పెదకాకాని మండలం నంబూరు గ్రామానికి విచ్చేసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, పొన్నూరు ఎమ్మెల్యే నరేంద్రను సంఘ నాయకులు శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలోని కార్మికుల ఇబ్బందులను గుర్తించిన కూటమి పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరిస్తామని ప్రకటించడం జరిగిందని గుర్తుచేశారు. కానీ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడు మాసాలైనా నేటికి దాని ఊసే ఎత్తడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా డిప్యూటీ కార్యదర్శి రావుల అంజిబాబు, కొల్లి రంగారెడ్డి, పెదకాకాని మండల కార్యదర్శి బొగ్గు కోటేశ్వరరావు, కట్టెబోయిన శ్రీనివాసరావు, పమిడిమల్ల ఉమామహేశ్వరరావు, వెంకటేశ్వరరావు, సుభాని, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌కు ఘన నివాళి

అధ్యక్షులు నెట్టెం రఘురామ్, మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నెట్టెం రఘురాం మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవానికి ఎన్టీఆర్ ప్రతీకని, తెలుగువారు ప్రపంచంలో ఎక్కడున్నా వారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహావ్యక్తిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ వుడా చైర్మన్ తూమటి ప్రేమనాథ్, రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం గౌడ్, రాష్ట్ర పార్టీ కార్యదర్శులు గన్నే ప్రసాద్, కొత్త నాగేంద్రకుమార్, ఎన్టీఆర్ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు మరకా శ్రీనివాస్ యాదవ్, కార్పొరేటర్లు జాస్తి సాంబశివరావు, చెన్నుపాటి ఉషారాణి, కోగంటి రామారావు తదితర నాయకులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్ట్ పార్టీ ఎర్రజెండా నీడలో ఈ సంవత్సరానికి 2025 డిసెంబర్ 26 నాటికి నూరు సంవత్సరాల పూర్తి చేసుకుంటుందని తెలిపారు. సీనియర్ కమ్యూనిస్టు, మాజీ మండల కార్యదర్శి చిట్టిప్రోలు ఆంజనేయులను ఈ వేడుక సందర్భంగా శాలువాతో సన్మానించారు.

ఇళ్ల స్థలాల దరఖాస్తుల స్వీకరణ:

స్వర్గీయ కాసుల శేషయ్య వస్త్ర దుకాణం వద్ద నిరుపేదల నుంచి ఇళ్ల స్థలాల అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా పేదలతో కలిసి ప్రదర్శనగా తహశీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకుని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని అన్నారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో పేద సమక్షంలో అర్జీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్, మాచర్ల ఏరియా కార్యదర్శి మేకపోతు శ్రీనివాసరెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సుభాని, మాచర్ల పట్టణ కార్యదర్శి మిద్దెపోగు బాబురావు, రెంటచింతల మండల కార్యదర్శి రంగనాయకులు, దుర్గి మండల కార్యదర్శి కాలా శివయ్య, సహాయ కార్యదర్శి చిట్టిప్రోలు అమరేశ్వరావు, బత్తుల భూదయ్య తదితరులు పాల్గొన్నారు.

బస్సులు ప్రారంభం

విశాలాంధ్ర, తెనాలి : తెనాలి-గుంటూరు, తెనాలి-విజయవాడ నాన్‌స్టాప్ బస్ సర్వీసులు శనివారం ఆర్టీసి డిపో మేనేజర్ ఎ.రాజశేఖర్ ప్రారంభించారు. ప్రతి అరగంటకు తెనాలి నుండి గుంటూరుకు నాన్‌స్టాప్ సర్వీస్ నడుస్తుందని, ప్రయాణీకులు ఈ సర్వీసుల కోసం ఎంతగానో ఎదురు చూస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఆర్టీసి అధికారులు, సిబ్బంది, గ్యారేజి సిబ్బంది పాల్గొన్నారు.

డీఎంహెచ్ఓ పింఛన్ల తనిఖీ

విశాలాంధ్ర-దుర్గి : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం దుర్గి మండలంలో శనివారం పెన్షన్ తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల పెన్షన్లను వైద్య అధికారులు తనిఖీ చేశారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులుగా, మంచానికే పరిమితమైన వీరు రూ.15వేల చొప్పున పింఛన్ పొందుతున్నారు. మండలంలో 31 మంది పెన్షన్‌దారులుండగా, దుర్గిలో 8, ముటుకూరులో 6, జంగమహేశ్వరపాడులో 2, పోలేపల్లిలో 3, ఆత్మకూరులో 2, అడిగొప్పల 6, ధర్మవరం 2, ఓబులేశునిపల్లెలో 2 మందిని గ్రామాల్లో డాక్టర్ల బృందం తనిఖీలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ శ్రీనివాసరావు, గోపీకృష్ణ, భానుప్రకాష్, ఎంపీడీఓ శివప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో విశ్వశాంతి దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం దేవాపురం గుంటూరు శాఖ ఆధ్వర్యంలో విశ్వశాంతి దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు హాజరయ్యారు.

'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్'లో భాగస్వాములవ్వాలి : కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్'లో భాగస్వాములు కావాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్'లో భాగంగా శని వారం నగరంలోని కలెక్టరేట్ నుంచి హిందూ కళాశాల జంక్షన్ వరకు నిర్వహించిన ర్యాలీని గుంటూరు పశ్చిమ, తూర్పు ఎమ్మెల్యేలు గల్లా మాధవి, మహమ్మద్ నజీర్‌లతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, సీహెచ్ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

సబ్ జైలును సందర్శించిన న్యాయమూర్తులు

విశాలాంధ్ర-సత్తెనపల్లి : పట్టణంలోని సబ్ జైలును శనివారం న్యాయమూర్తులు సందర్శించారు. అక్కడ ఉన్న పరిసరాలను నిశితంగా పరిశీలించారు. ఆహారం, నిత్యావసర సరుకుల నాణ్యతను పరిశీలించారు. అక్కడ ఉన్న రిమాండ్ ముద్దాయిలను వారు ఎన్నిరోజుల నుంచి ఉంటున్నారు, వారికి ఉన్న హక్కులను గురించి తెలిపారు. న్యాయవాదిని నియమించుకోలేని వారికి న్యాయమూర్తి ప్రభుత్వ న్యాయసహాయ న్యాయవాదిని నియమించి వారికి ఉచితంగా న్యాయ సేవలను అందించిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి ప్రధాన సివిల్ జడ్జి జూనియర్ డివిజన్ తౌషిద్ హుస్సేన్, రెండవ అదనపు సివిల్ జడ్జి జూనియర్ డివిజన్ మహ్మద్ గౌస్, డాక్టర్ గిరి రాజు, పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్, సబ్ జైలు సూపరింటెండెంట్, పారా లీగల్ వలంటీర్ షేక్ సుభానిలు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత జీవనానికి అలవాటు పడాలి

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని పచ్చదనం పరిశుభ్రత పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిపూర్ణమైన ఆరోగ్యంతో జీవించాలనే లక్ష్యంతో ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ్ దివస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రతి నెలా ప్రతి 3వ శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ్ దివస్‌గా పాటించి నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా "క్లీన్ స్టార్ట్" పేరుతో కార్యక్రమాన్ని మొదలు పెట్టి ప్రతి రోజు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డీపీఓ లావణ్యకుమారి, డీపీఆర్వో రాఘవన్, డిఆర్డిఎ పిడి శ్రీనివాసరావు, తహశీల్దార్ సుగుణకుమారి, ఎంపిడివో విగ్గిన్స్, పంచాయతీ సెక్రటరీ స్వరూపరాణి, ప్రత్యేకాధికారి ప్రసాద్, స్థానికులు పాల్గొన్నారు.

మహిళలకు కాటన్ సంచుల పంపిణీ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ సందర్భంగా గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పులి శ్రీనివాసులు మానవతా స్వచ్ఛంధ సేవా సంస్థ ద్వారా మహిళలకు కాటన్ సంచులు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాల్సిన అవసరం నేడు ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మానవతా చైర్మన్ పావులూరి రమేష్, సెక్రెటరీ కే.సతీష్, మున్సిపల్ సిబ్బంది, మానవతా సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజన రైతు కూలీ మహిళా సంఘం ఏర్పాటు

విశాలాంధ్ర-దాచేపల్లి : మండల గిరిజన రైతు కూలీ మహిళా సంఘం అధ్యక్షురాలిగా భట్రుపాలెం గ్రామానికి చెందిన అలివేలు బాయి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు శనివారం సంఘ సభ్యులు సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. దీనిలో భాగంగానే ఇన్చార్జి గా లక్ష్మీబాయి, ఉపాధ్యక్షులుగా వాణిబాయి, కార్యదర్శిగా శోభారాణి, సహాయ కార్యదర్శి గా లక్ష్మీ బాయి, కోశాధికారిగా అలివేలుబాయితో పాటు పలువురు సభ్యులను ఎన్నుకున్నారు.

విద్యుత్ శాఖ అధికారుల తనిఖీలు

విశాలాంధ్ర-తాడేపల్లి : తాడేపల్లి మండలంలో విద్యుత్ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. 37 బృందాలుగా ఏర్పడి గృహ, వాణిజ్య, పరిశ్రమల విద్యుత్ సర్వీసులను తనిఖీలు చేశారు. అనధికార విద్యుత్ వినియోగిస్తున్న 02 సర్వీసులకు రూ.33 వేలు, అధిక లోడ్ వినియోగించే 177 మంది విద్యుత్ వినియోగదారులకు రూ.8.11 లక్షలు అపరాధ రుసుము విధించారు. ఈ సందర్భంగా సీఆర్‌డీఏ సర్కిల్ ఎస్ఈ సుబ్రహ్మణ్యం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ ఈఈ వెంకటేశ్వర్లు, ఆపరేషన్ ఈఈ సంజీవరావు, మంగళగిరి డీఈఈ సురేష్ బాబు, కృష్ణానగర్ ఏఈఈ షణ్ముఖ రావు, అమరావతి డివిజన్ ఏఈలు, విజిలెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

పిడుగురాళ్ల సర్కిల్ ఏసీటీవోగా బాధ్యతలు స్వీకరించిన భార్గవ

విశాలాంధ్ర-పిడుగురాళ్ల: వాణిజ్య పన్నుల శాఖ పిడుగురాళ్ల సర్కిల్ అసిస్టెంట్ కమిషనర్ (స్టేట్ ట్యాక్స్)గా వావిలపల్లి భార్గవ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు పిడుగురాళ్ల సర్కిల్ ఇన్చార్జిగా వ్యవహరించిన సత్తెనపల్లి సర్కిల్ అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జునరావు నూతన అసిస్టెంట్ కమిషనర్‌ను సిబ్బందికి పరిచయం చేశారు. ఈ సందర్భంగా వావిలపల్లి భార్గవ మాట్లాడుతూ "అంతా కలిసి పనిచేసి లక్ష్యసాధనలో సర్కిల్ ని ముందుకు తీసుకెళదాం" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసుల వినూత్న ప్రక్రియ

విశాలాంధ్ర-దాచేపల్లి : ప్రమాదాల నివారణకు దాచేపల్లి పోలీసులు కొత్త ఆలోచనకు శ్రీకారం చుట్టారు. శనివారం తెల్లవారు జామున ప్రధాన కూడళ్లలో అన్ని రకాల వాహనాలను ఆపి డ్రైవర్లను దింపారు. చలికాలంతో పాటు దట్టంగా మంచు పడుతుండడంతో రోడ్లు కనబడక డ్రైవర్లు నిద్ర మత్తులోకి జారుకోవడంతో వాహనాలు ఢీకొని ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇటీవల కాలంలో దాచేపల్లి రోడ్లపై పలు ప్రమాదాలు జరిగిన విషయం విదితమే. వాటిని అరికట్టేందుకు ఫేస్ వాష్ అండ్ గో కార్యక్రమాన్ని తీసుకువచ్చారు. ప్రమాదాల నివారణకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీఐ భాస్కర్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు

నిట్ నెం.57/జి.టి.ఓ/2024-25 తేది: 18-01-2025

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ - సాధారణ నిధుల క్రింద ఈ దిగువ ఉదహరించిన పనులకు గాను ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండరు పిలువబడినది.

మొత్తము పనులు - 09	అంచనా వ్యయము రూ.35.65 లక్షలు
పని నెం: 01 నుండి 09 వరకు	
1. టెండరు షెడ్యూల్ డౌన్‌లోడ్ కొరకు నిర్ణయించిన ప్రారంభ తేదీ	: ది.19-01-2025 ఉదయము గం.11.00ని.ల నుండి
పని నెం: 05కు	
2. టెండర్లు షెడ్యూల్ డౌన్‌లోడ్ కొరకు నిర్ణయించిన చివరి తేదీ	: ది.22-01-2025 ఉదయము గం.11.00ని.ల వరకు
3. ప్రైస్ బిడ్ తెరుచు తేదీ	: ది.22-01-2025 మధ్యాహ్నము గం.02.00ని.లకు
పని నెం. 06 నుండి 09 వరకు	
4. టెండర్లు షెడ్యూల్ డౌన్‌లోడ్ కొరకు నిర్ణయించిన చివరి తేదీ	: ది.27-01-2025 ఉదయము గం.11.00ని.ల వరకు
5. ప్రైస్ బిడ్ తెరుచు తేదీ	: ది.27-01-2025 మధ్యాహ్నము గం.02.00ని.లకు
పని నెం. 01 నుండి 04 వరకు	
6. టెండర్లు షెడ్యూల్ డౌన్‌లోడ్ కొరకు నిర్ణయించిన చివరి తేదీ	: ది.03-02-2025 ఉదయము గం.11.00ని.ల వరకు
7. ప్రైస్ బిడ్ తెరుచు తేదీ	: ది.03-02-2025 మధ్యాహ్నము గం.02.00ని.లకు

మిగతా వివరములకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్ http://www.apeprocurement.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు.

సం/- కమిషనరు, మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ

కష్టజీవుల ఆకలి నుంచి టీడీపీ పుట్టింది : దేగల

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : కష్టజీవుల కన్నీళ్లు, అన్నార్తుల ఆకలి నుంచి టీడీపీ పుట్టిందని, వారి కోసం ఉపయోగపడే ప్రభుత్వ పథకాలను మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తీసుకొచ్చారని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీ ఐడీసీ) చైర్మన్ దేగల ప్రభాకర్, తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మహ్మద్ నసీర్ అహ్మద్‌లు పేర్కొన్నారు. టీడీపీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా గుంటూరు నాజ్ సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దేగల ప్రభాకర్ మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారని, పార్టీ పెట్టిన 9 నెలల్లోనే పార్టీ అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కిందని కొనియాడారు. ఎమ్మెల్యే మహ్మద్ నసీర్ అహ్మద్ మాట్లాడుతూ మరణం లేని మహా నాయకుడు ఎన్టీఆర్ అని, సినీ పరిశ్రమలో రారాజుగా వెలుగొంది, రాజకీయాల్లోనూ ఎదురులేని మనిషిగా నిలబడిన వ్యక్తి అని చాటారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పోతురాజు సమత, కొత్తూరి వెంకట్, షేక్ ఫిరోజ్, సాపాటి రత్నం, కొల్లి అనిల్, యర్రగోపు నాగేశ్వరరావు, తాడివాక సుబ్బారావు, కొనకళ్ల సత్యం, షేక్ బాజీ మాస్టర్, గంట కిరణ్, జాగర్లమూడి శ్రీను, షేక్ గౌస్, పూర్ణసింగ్, కొండెపు శేఖర్ యాదవ్, మహమ్మద్ సీఫ్, మహంకాళి నరసింహారావు, మేకల బాబురావు, ఉగ్గిరాల మార్కొండేయులు, బీరం వెంకటేశ్వరరావు, బీరం శ్రీనివాసరావు, పోతురాజు చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-దుర్గి : శ్రీకాకుళం జిల్లాలో ఫిబ్రవరి 6వ తేదీన రాష్ట్ర మహాసభ, ఈ నెల 21న వినుకొండలో జరిగే ఏఐవైఎఫ్ జిల్లా 22వ మహాసభలను జయప్రదం చేయాలని పల్నాడు జిల్లా ఏఐవైఎఫ్ కార్యదర్శి సుభాని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన దుర్గిలో యువతతో కలిసి మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. యువత పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ప్రమాదవశాత్తు పెయింటర్ మృతి

విశాలాంధ్ర-దాచేపల్లి: స్థానికంగా ఉన్న ఒక అపార్ట్‌మెంట్‌లో శనివారం పెయింటింగ్ వేస్తున్న ఓ కార్మికుడు ప్రమాదవశాత్తు కింద పడి మృతి చెందాడు. దాంతో తోటి పెయింటింగ్ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మృతుడు షేక్ కరీముల్లా (40)కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

విశాలాంధ్ర-దాచేపల్లి: నడికూడి రైల్వే ఓవర్ బ్రిడ్జి వద్ద ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలైన ఓ వ్యక్తి గుంటూరులోని ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. ఈ నెల 12న గురజాల నుంచి ద్విచక్ర వాహనంపై దాచేపల్లి వస్తున్న ఉప్పు వెంకటేష్ (45) అదుపుతప్పి కింద పడ్డాడు. అప్పటి నుంచి ఆసుపత్రిలో ఉండి చికిత్స పొందుతూ మృతి చెందాడు. దీంతో గుంటూరు జీజీహెచ్ నుంచి వచ్చిన సమాచారం మేరకు శనివారం కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై శ్రీనివాసరావు చెప్పారు.

సిమెంటు పరిశ్రమ బాధిత రైతుల సమావేశం

విశాలాంధ్ర-దాచేపల్లి: గామాలపాడులోని ఓ సిమెంటు కర్మాగారానికి సంబంధించిన బాధిత రైతులు తాజాగా సమావే శమయ్యారు. స్థానిక శివాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ అత్యవసర సమావేశానికి రైతులు, గ్రామ పెద్దలు పలువురు హాజరయ్యారు. వారంతా కలిసి భవిష్యత్తు కార్యాచరణపై చర్చించారు. తమకు న్యాయం జరిగే వరకు ఉద్యమాన్ని పటిష్టంగా నడపాలని తీర్మానించారు. అదేవిధంగా రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 21న కర్మాగారం మేనేజ్ మెంట్ వర్గాలతో జరగబోయే చర్చలపై కూడా మాట్లాడారు. అందులో వారితో చర్చించాల్సిన అంశాలను కూడా సమీక్షించారు. ఈ సమావేశంలో భూ పోరాట కమిటీ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

స్వచ్ఛమైన పరిసరాలు ఆరోగ్యవంతమైన జీవనంకు పునాది

విశాలాంధ్ర-మేడికొండూరు : స్వచ్ఛమైన పరిసరాలు ఆరోగ్యవంతమైన జీవనంకు దోహదపడతాయని జోసిల్ కంపెనీ అడ్వైజర్ రామినేని బెనర్జీ బాబు తెలిపారు. ఏపీ ప్రభుత్వం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర దినోత్సవం కార్యక్రమంలో భాగంగా గుంటూరు జిల్లా ఫ్యాక్టరీల ఉపతనిఖీ ముఖ్య అధికారి ఆదేశాల మేరకు జోసిల్ కంపెనీ యాజమాన్యం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీ అన్ని విభాగాల ఉద్యోగులు పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను విస్తృతంగా ప్రచారం చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఫ్యాక్టరీ ప్రాంగణంలో లోపల, బయట శ్రమదానం చేసి శుభ్రత కార్యక్రమం చేపట్టారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచటం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడడం, సరైన పద్ధతిలో వ్యర్థాల నిర్వహణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కంపెనీలో ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర దివస్ కార్యక్రమం చేపట్టే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు కంపెనీ యాజమాన్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో యడ్లపాటి భానుప్రసాద్, కంపెనీ సెక్రటరీ కోటా రఘురాం తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరిలో నేడు వామపక్షాల నిరసన

విశాలాంధ్ర-మంగళగిరి : పార్లమెంట్‌లో అంబేద్కర్‌ను అవమానిస్తూ మాట్లాడిన అమిత్ షా విజయవాడ పర్యటనను వ్యతిరేకిస్తూ మంగళగిరిలో వామపక్షాల ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీ 10.30 గంటలకు మంగళగిరి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లుగా సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వామపక్ష పార్టీల కార్యకర్తలు, అభిమానులు, నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పేర్కొన్నారు.

మండలంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్

విశాలాంధ్ర-నూజెండ్ల : దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ని తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు మండలంలో అన్ని గ్రామ పంచాయతీలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పావులూరి ఉమాదేవి తెలిపారు. మండలంలోని జంగాలపల్లి గ్రామ సచివాలయం పరిధిలో స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ కంచర్ల సుబ్బరాయ్య ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి షేక్ రబ్బాని మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలతో స్వచ్ఛ భారత్ ప్రతిజ్ఞ చేయించి, అనంతరం మురికి కాలువలు శుభ్రం చేయించడం, చెత్త కుప్పలు తొలగించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు సందీప్ శాండిలియా, చిట్టిబాబు, జానీ భాష, హసన్ పేరా, ప్రభాకర్‌రావు, నాగూర్ లాలు, ఐటిసి-సెర్ప్ సిబ్బంది ఏసోబు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : శ్రీకాకుళంలో ఫిబ్రవరి 6వ తేది నుంచి 9వ తేది వరకు జరుగబోయే ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి చల్లా మరియదాసు పిలుపునిచ్చారు. గుంటూరు 57వ డివిజన్ గణేష్ నగర్‌లో మహాసభలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చల్లా మరియదాసు మాట్లాడుతూ రాష్ట్ర మహాసభలకు గుంటూరు నగరం నుంచి యువత పెద్దఎత్తున తరలివెళ్ళాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుంజ గురుస్వామి, ఎం.శబరినాద్, గుంజ యేసు, సాంబశివరావు, ఆనందమ్మ, లక్ష్మి, సామ్రాజ్యం, కనకయ్య, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

తాడికొండలో స్వచ్ఛభారత్ ర్యాలీ

విశాలాంధ్ర-తాడికొండ : తాడికొండలో ప్రభుత్వ అధికారులు స్వచ్ఛభారత్ ర్యాలీ శనివారం నిర్వహించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి, తడి పొడి చెత్తను వేరువేరుగా ఉంచాలి, దోమల వృద్ధిని అరికట్టాలి అంటూ నినాదాలు చేశారు. పంచాయతీ కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ కొనసాగింది. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ గంగరాజు, ఎంపీడీఓ కె.సమతా వాణి, తహశీల్దార్ కె.నాసరయ్య, ఈఓఆర్‌డీ సాయి లీల, ఎస్సై ఎం.జోజి, అంగన్‌వాడీలు, డ్వాక్రా మహిళలు, విలేజ్ పోలీసులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

కరోనాతో చనిపోయిన ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : కరోనా సమయంలో చనిపోయిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల పిల్లలకు వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలని ఐక్య వేదిక జిల్లా చైర్మన్ సయ్యద్ చాంద్‌బాషా ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీ జీఈఎ)గుంటూరు జిల్లా కార్యాలయం నందు జరిగిన సమావేశంలో చాంద్‌బాషా మాట్లాడారు. 2020 సంవత్సరంలో వచ్చిన కరోనా బారినపడి చనిపోయిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల, ఉపాధ్యాయుల పిల్లలకు ఇప్పటికీ ఉద్యోగ, ఉపాధి కల్పించకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కరిముల్లా షాఖాదిరి, జిల్లా సంయుక్త కార్యదర్శి లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, నగరశాఖ అధ్యక్షులు వై.నాగేశ్వరరావు, నగరశాఖ కోశాధికారి శ్రీనివాస్, నగరశాఖ ఆర్గనైజింగ్ కార్యదర్శి పెద రత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ వినుకొండ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

ఓ.యస్.262/2023

బిట్వీన్
కెనరా బ్యాంక్, నాగులవరం బ్రాంచ్
రిప్రజెంటెడ్ బై ది మేనేజర్ - వాది
వర్సెస్
టు: ముప్పాళ్ళ హనుమంతురావు, తండ్రి వెంకట్రావు, ఆర్/ఓ. డో.నెం.2-134ఎ, నూజెండ్ల గ్రామం (మరియు) మండలం, పల్నాడుజిల్లా - ప్రతివాది

పై నెంబరు దావాలోని వాది కెనరా బ్యాంక్ వినుకొండ బ్రాంచ్‌నందు ప్రతివాది లోను తీసుకోని బాకీ కట్టకుండా కాలయాపన చేయుచున్నందున సదరు బాకీ వసూలు నిమిత్తం వినుకొండ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టునందు దావాను దాఖలు చేసుకొనినాడు. సదరు విషయాన్ని నీకు తెలియజేయుటకు అనేక సార్లు నోటీసులు పంపినను నీవు కావాలని బుద్ధి పూర్వకంగా తీసుకోకుండా ఉంటున్నందున సదరు విషయాన్ని నీకు తెలియజేయుటకు శ్రీకోర్టు వారి ఆర్డర్ మేరకు ఈ పేపరు నందు ప్రకటించటమైనది. నీకు సదరు దావా విషయమై ఏమైనా అక్షేపణలు ఉన్న యడల వాయిదా రోజున అనగా **ది.23-01-2025**న నీవు స్వయంగా కానీ లేదా వకీలు ద్వారాగానీ పై తెలిపిన కోర్టు నందు **ఉదయం 10.30 గంటలకు** హాజరై నీ యొక్క ఆక్షేపణలు తెలియజేసు కొనవలసినది. లేనియెడల నీ యొక్క పరోక్షమందు సదరు దావాను విచారించి శ్రీ కోర్టువారు తీర్మానించుట జరుగునని ఈ పేపరు ప్రకటన నోటీసు ద్వారా సదరు దావా విషయాన్ని నీకు తెలియ జేయటమైనది.

వాయిదా 23-01-2025

మీసాల శ్రీనివాసరావు, అడ్వకేట్,
రైల్వేస్టేషన్ రోడ్, వినుకొండ
ఫోన్: 9491121163

మహారాజశ్రీ వినుకొండ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

ఓ.యస్.263/2023

బిట్వీన్
కెనరా బ్యాంక్, వెల్లటూరు బ్రాంచ్
రిప్రజెంటెడ్ బై ది మేనేజర్ - వాది
వర్సెస్
టు: బాణవతు సక్రునాయక్, తండ్రి రూప్ల నాయక్, ఆర్/ఓ. డోర్ నెం.6-41, గంగుపల్లి తండా గ్రామం, బొల్లాపల్లి మండలం, పల్నాడుజిల్లా - ప్రతివాది

పై నెంబరు దావాలోని వాది కెనరా బ్యాంక్ వినుకొండ బ్రాంచ్‌నందు ప్రతివాది లోను తీసుకోని బాకీ కట్టకుండా కాలయాపన చేయుచున్నందున సదరు బాకీ వసూలు నిమిత్తం వినుకొండ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టునందు దావాను దాఖలు చేసుకొనినాడు. సదరు విషయాన్ని నీకు తెలియజేయుటకు అనేక సార్లు నోటీసులు పంపినను నీవు కావాలని బుద్ధి పూర్వకంగా తీసుకోకుండా ఉంటున్నందున సదరు విషయాన్ని నీకు తెలియజేయుటకు శ్రీకోర్టు వారి ఆర్డర్ మేరకు ఈ పేపరు నందు ప్రకటించటమైనది. నీకు సదరు దావా విషయమై ఏమైనా అక్షేపణలు ఉన్న యడల వాయిదా రోజున అనగా **ది.20-01-2025**న నీవు స్వయంగా కానీ లేదా వకీలు ద్వారాగానీ పై తెలిపిన కోర్టు నందు **ఉదయం 10.30 గంటలకు** హాజరై నీ యొక్క అక్షేపణలు తెలియజేసు కొనవలసినది. లేనియెడల నీ యొక్క పరోక్షమందు సదరు దావాను విచారించి శ్రీ కోర్టువారు తీర్మానించుట జరుగునని ఈ పేపరు ప్రకటన నోటీసు ద్వారా సదరు దావా విషయాన్ని నీకు తెలియ జేయటమైనది.

వాయిదా 20-01-2025

మీసాల శ్రీనివాసరావు, అడ్వకేట్,
రైల్వేస్టేషన్ రోడ్, వినుకొండ
ఫోన్: 9491121163

రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: రహదారి భద్రత నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి అని జిల్లా రవాణా ఉపఆధికారి కె సీతారామిరెడ్డి అన్నారు. భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర గుంటూరు, జిల్లా రవాణా శాఖ మరియు ట్రాఫిక్ పోలీస్ డిపార్ట్మెంట్ సంయుక్త ఆధ్వర్యములో జాతీయ భద్రతా వారోత్సవాలలో భాగంగా జిల్లా స్థాయి ట్రాఫిక్ వాలంటీరింగ్ కార్యక్రమం గుంటూరు నెహ్రూ యువ కేంద్ర కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గుంటూరు గవర్నమెంట్ ఉమెన్స్ కాలేజ్, కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన 25 మంది విద్యార్థులు ట్రాఫిక్ నియంత్రణ, రహదారి భద్రతా ప్రమాణాలపై ప్రజలకు అవగాహనా కల్పించడానికి ముందుకు వచ్చారు. రాష్ట్ర నెహ్రూ యువకేంద్ర సంఘటన్ రాష్ట్ర సంచాలకులు అంశుమాన్ ప్రసాద్ దాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీతారామిరెడ్డి మాట్లాడుతూ అతి వేగం ప్రమాదానికి దారి తీస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు ట్రాఫిక్ డీఎస్పీ ఎం రమేష్ మాట్లాడుతూ సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమన్నారు. కార్యక్రమంలో గుంటూరు నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి కిరణ్మయి దేవిరెడ్డి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎన్ గోపాల్, ఆర్టీఓ సిబ్బంది ఎం ఎన్ శివారెడ్డి, ఎస్ రాంబాబు పాల్గొన్నారు.

దుగ్గిరాలలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర-దుగ్గిరాల : దుగ్గిరాలలో టీడీపీ ఆధ్వర్యం లో శనివారం మాజీ సీఎం నందమూరి తారక రామా రావు 29వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత జంపాల కాంప్లెక్స్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు తెలిపారు. శివాలయం సెంటర్ వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయం చేరుకొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షురాలు కేశం నేని శ్రీ అనిత రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకటరావు మాజీ ఎంపీపీ వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్, ప్రవాస భారతీయులు జంపాల సుబ్బారావు, పార్టీ నాయకులు వల్లూరు నరసింహారావు, తాళ్ల అశోక్ యాదవ్, దేవరపల్లి చంటి పాల్గొన్నారు.

ఘనంగా 'స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్'

విశాలాంధ్ర-దుగ్గిరాల : స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని శనివారం దుగ్గిరాలలో నిర్వహించారు. అధికారులు నాయకులు కలిసి తొలుత మండల పరిషత్ కార్యాలయం నుంచి పోలీస్ స్టేషన్ మీదగా శివాలయం వరకు చేతితో ప్లే కార్డ్సును పట్టుకొని ర్యాలీని చేశారు. రథం సెంటర్ వద్ద మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేపట్టారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో ఏ.శ్రీనివాసరావు, తహశీల్దార్ ఐ.సునీత, జవహర్లాల్ నెహ్రూ, కార్యదర్శి వివేకానంద, డ్వాక్రా ఏపీఎం సురేష్, మండల పార్టీ అధ్యక్షురాలు కేసంనేని అనిత, రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకటరావు, సీనియర్ నాయకులు వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్,గ్రామ సర్పంచ్ బాణావత్ కుషిబాయ్ ప్రవాస భారతీయుడు జంపాల సుబ్బారావు, వల్లూరు నరసింహారావు, తాళ్ల అశోక్ యాదవ్,నక్కా చిరంజీవి, పసుపులేటి రవి యాదవ్ పాల్గొన్నారు.

పశుపోషణపై రైతులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి

విశాలాంధ్ర-ఈపూరు : రైతులు వ్యవసాయం, పశు పోషణపై కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాలని, రెండింటికీ సమ ప్రాధాన్యమిచ్చి ఆర్థికంగా మెరుగుపడాలని పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పయ్యావుల శ్రీనివాసమూర్తి అన్నారు. ఈపూరు, బొల్లాపల్లి పశు వైద్యశాలల పరిధిలోగల అన్ని గ్రామాలలో ఈ నెల 20వ తేదీ నుంచి 30వ తేదీ వరకు పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ఐదు టీములు పనిచేస్తాయని ప్రతి టీంలో స్థానిక పశువైద్యాధికారి టీం లీడర్గా ఉండి పారా వెటర్నరీ సిబ్బంది, పశు వైద్య సహాయకులు గోపాలమిత్ర సహాయంతో పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. స్థానిక సహాయ సంచాలకులు ఈపూరు ప్రాంతీయ పశువైద్యశాల పర్యవేక్షణతో జరుగుతుందని, కావున ఈపూరు బొల్లాపల్లి మండలాలలోని అన్ని గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉచిత పశువైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని శనివారం ఆయన కోరారు.

కాలేజీల్లో మధ్యాహ్న భోజనం కమిటీలకు అప్పగించాలి

విశాలాంధ్ర-దాచేపల్లి: రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల కోసం తాజాగా అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ కమిటలకు అప్పగించాలని సీపీఐ సీనియర్ నాయకుడు, దాచేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధి కమిటీ గౌరవాధ్యక్షులు, మహాత్మాగాంధీ విద్యాభివృద్ధి ట్రస్టు చైర్మన్ తెలనాకుల సత్యనారాయణ ప్రభుత్వాన్ని కోరారు. దాతల సహకారంతో 21 సంవత్సరాల నుంచి స్థానిక కళాశాలలో విద్యార్థులకు ఉచితంగా మధ్యాహ్న భోజన పథకాన్ని తాము అమలు చేస్తున్నట్లు తెలిపారు. అయితే ఈ నెల మొదటి వారం నుంచి ప్రభుత్వమే పెడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ నేపధ్యంలో దాచేపల్లిలోని కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసే బాధ్యతను తిరిగి మా కమిటీకి అప్పగించాలని సంబంధిత విద్యా శాఖ ఉన్నతాధికారులకు విన్నవించారు. ఈ మేరకు శుక్రవారం గామాలపాడు వచ్చిన నరసరావుపేట ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు, టీటీడీ పాలకమండలి సభ్యుడు జంగా కృష్ణమూర్తిని ఆయన కలిసి వినతిపత్రం ఇచ్చారు. కలెక్టర్ అరుణ్ బాబు, ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, డీఈఓ పలువురు ఉన్నతాధికారులను కూడా కలిసి వినతిపత్రం ఇవ్వనున్నట్లు చెప్పారు. మా కమిటీకి బాధ్యత అప్పగించినట్లయితే బీపీటీ బియ్యంతో అన్నం వండి అందులోకి పప్పు, కూర, సాంబారు, మజ్జిగ చేసి మంచి రుచికరమైన భోజనం పెడతామని భరోసా ఇచ్చారు. కావున రెండు దశాబ్దాలకు పైబడి ఇక్కడి కళాశాలలో విద్యార్థులకు ఉచితంగా మధ్యాహ్న భోజనం పెడుతున్న మా దాతల కమిటీకి అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

తెలుగు జాతి హృదయాలలో చిరస్థాయిగా ఎన్టీఆర్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : తెలుగు జాతి హృదయాలలో ఎన్టీఆర్ ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచే ఉంటారని విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఎన్టీఆర్ లైబ్రరీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 29వ వర్ధంతి నిర్వహించి నివాళులర్పించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ సంక్షేమ కార్యక్రమాలు, మహిళలకు సమాన అవకాశాలు, విద్య, ఆరోగ్యం వంటి రంగాలలో ఆయన ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని కొనియాడారు. ఎన్టీఆర్ తెలుగు సినీ పరిశ్రమలో ఒక గొప్ప నటుడిగా ప్రతి పాత్రలో జీవం పోసి, ప్రేక్షకుల మనసు గెలుచుకున్నారని చెప్పారు. ఆయనకు నివాళిగా విజ్ఞాన్స్ యూనివర్సిటీలో లైబ్రరీకు ఎన్టీఆర్ పేరునే పెట్టామన్నారు. అనంతరం ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని నిర్వహించిన పోటీలలో సత్తాచాటిన విద్యార్థులకు పుస్తకాలను అందజేసారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం, సంస్కరణల్లో

ఎన్టీఆర్‌ది చెరగని ముద్ర

విశాలాంధ్ర-వినుకొండ : దేశంలోనే సంక్షేమ కార్యక్రమాలు, సంస్కరణ అమల్లో దివంగత నందమూరి తారక రామారావుది చెరగని ముద్ర అని, అన్నింటా ఆయనకు ఆయనే పోటీ అంటూ రాష్ట్ర విద్యుత్ శాఖ, పల్నాడు జిల్లా ఇన్ఛార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు ఘన నివాళులు అర్పించారు. సంక్షేమ పథకాలను పేద ప్రజలకు పరిచయం చేసిన వ్యక్తి ఎన్టీఆరే అని కొనియాడారు. నందమూరి తారకరామారావు 29వ వర్ధంతిని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ఆధ్వర్యంలో శనివారం వినుకొండలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక గంగినేని ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నిర్వహించిన లెజెండరీ బ్లడ్ డొనేషన్ డ్రైవ్కు కూడా విశేష స్పందన లభించింది. చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు సహా 518 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి గొట్టిపాటి తెలుగు ప్రజలకు గుర్తింపు తెచ్చిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 6 నెలల అవుతుందని, తెదేపా సహా పార్టీ నాయకులపై ఏదొక ప్రచారం చేస్తుంటారని, ప్రభుత్వం చేసే కార్యక్రమాల్నీ ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. వ్యవసాయానికి 9 గంటల ఉచిత విద్యుత్కు ప్రభుత్వం కట్టుబడి ఉందని, సాగుకు ఉచిత విద్యుత్ సరఫరాలో ఎలాంటి మార్పులు లేవని స్పష్టం చేశారు. జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ. పేదల ఇళ్లంటే గుడిసెలు అనుకునే రోజుల్లో శాశ్వత ఇళ్లు కట్టించిన మహనుభావుడు ఎన్టీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మరియు కూటమి నేతలు లగడపాటి వెంకట్రావు, రాష్ట్ర వెటర్నరీ కౌన్సిల్ చైర్మన్ పారా లక్ష్మయ్య, పెమ్మసాని నాగేశ్వరావు, ఎన్.శ్రీనివాసరావు, కె.నాగ శీను, యార్లగడ్డ లెనిన్ కుమార్, మేడం రమేష్, పి.అయూబ్ ఖాన్, డాక్టర్ గోగినేని సాంబశివరావు, షమీంఖాన్, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నరుకుళ్లపాడు మేజర్ తనిఖీ



విశాలాంధ్ర ఎఫెక్ట్ EFFECT

విశాలాంధ్ర-మేడికొండూరు: విశాలాంధ్ర పత్రికలో శనివారం ప్రచురితమైన 'పచ్చదనానికి పాతరేస్తున్న ఇరిగేషన్ శాఖ' అనే వార్తకు నీటిపారుదల శాఖ అధికారులు స్పందించి సిరిపురం సమీపంలోని నరుకుళ్లపాడు మేజర్ ను పరిశీలించారు. ఎన్ఎస్పీ సత్తెనపల్లి డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజనల్ ఇంజనీర్ ఎం మురళీధర్తో పాటు డిస్ట్రిబ్యూషన్ కమిటీ చైర్మన్ ఎం రవికుమార్, సిరిపురం సెక్షన్ జేఈ ఎండి ఉస్మాన్, వర్క్ ఇన్స్పెక్టర్ జానీ పరిశీలించారు. ఈ సందర్భంగా మురళీధర్ మాట్లాడుతూ కాలువలో కానీ గట్లపై కానీ ఏ విధమైన చెట్ల తొలగింపు ప్రక్రియ చేపట్టాలన్న నీటిపారుదల శాఖ అధికారుల అనుమతుల మేరకు మాత్రమే పనులు జరుగుతాయని తెలిపారు. ఇప్పటివరకు తాము ఎవరికీ ఏ విధమైన జంగిల్ క్లియరెన్స్ అనుమతులు ఇవ్వలేదని ఆయన తెలిపారు. కాలువ గట్లపై ఉన్న వృక్షాలను నరికి సొమ్ము చేసుకున్న వారిపై పోలీసులకు ఫిర్యాదు చేయవలసిందిగా జేఈని ఆదేశించారు. రైతులు సాగునీటి కొరకు స్వచ్ఛందంగా కాలువగట్లపై జంగిల్ క్లియరెన్స్ చేపట్టాలనుకుంటే నీటిపారుదల శాఖ అధికారులకు తెలియపరచి వారి అనుమతితో మాత్రమే చేసుకోవాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. దీనికి విరుద్ధంగా కాలువ గట్లపై ఎలాంటి వృక్షాలు నరికిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

తెలుగుదనానికి ప్రతి రూపం ఎన్టీఆర్

విశాలాంధ్ర-ఫిరంగిపురం: టీడీపీ వ్యవస్థాపకులు దివంగత మాజీ సీఎం నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా మండల టిడిపి నాయకులు స్మరించుకొని నివాళులర్పించారు. ఫిరంగిపురం మెయిన్రోడ్లో గల ఎన్టీఆర్ విగ్రహానికి మండల పార్టీ అధ్యక్షుడు మండవ నర్సింహారావు అధ్యక్షతనలో పార్టీ నాయకులు పూలమాలలతో శనివారం ఘన నివాళుర్పించారు. వేములూరిపాడు, మండలంలో ఎన్టీఆర్కు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి కోటేశ్వరావు, నర్సింహారావు మాట్లాడుతూ విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు అన్న ఎన్టీఆర్ అనే పేరు ఒక ప్రభంజనం, సంచలనం, తెలుగువాడి విశ్వరూపమని వెండి తెరపై వెండి తెరపై రారాజుగా వెలుగొంది రాజకీయాల్లో మహానాయకుడిగా రాణించారన్నారు. 2వేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సంపతి నాగేశ్వరావు, బాలజోజి, యోహను, కటికల రాము, వేల్పుల గిరిరాజు, వేల్పుల అంకారావు పాల్గొన్నారు.

పరిశుభ్ర రాష్ట్రంగా తీర్చిదిద్దాలి

విశాలాంధ్ర-వినుకొండ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 18వ తేదీ నుండి ప్రతినెల మూడో శనివారం "స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్" కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం దేశంలోనే మన రాష్ట్రం పరిశుభ్ర రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో 12 నెలలకు 12 థీమ్స్తో స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. శనివారం జూనియర్ కాలేజ్ గ్రౌండ్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులుచే స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సుభాష్ చంద్రబోస్ ప్రజలచేత స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించి ప్రజలు కాలుష్య భూతానికి కారణమైన సింగిల్ యూజ్ ప్లాస్టిక్స్ వాడకమును పూర్తిగా నిలువరించాలని పిలుపునిచ్చారు.

వాడవాడలా ఎన్టీఆర్ వర్ధంతి

విశాలాంధ్ర-గన్నవరం: తెలుగు భాషను ప్రపంచాన్ని తెలియజేసిన మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అన్నారు. శనివారం గన్నవరం టిడిపి కార్యాలయంలో ఆ పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ 29వ వర్ధంతిని గన్నవరం మండల పార్టీ అధ్యక్షులు జాస్తి వెంకటేశ్వరవు, పట్టణ అధ్యక్షులు జాస్తి శ్రీధర్ అద్వర్యం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మాజీ ఏఎంసీ చైర్మన్, మాజీ ఎంపీపీ పొట్లూరి బసవరావు పాల్గొన్నారు.మరియు ఈ కార్యక్రమానికి తెలుగు దేశం పార్టీ జిల్లా కార్యదర్శి జూపల్లి సురేష్ గారు,గన్నవరం మండల తెలుగు రైతు అధ్యక్షులు ఆరుమల్ల కృష్ణారెడ్డి గవర్నమెంట్ హాస్పిటల్ కమిటీ మెంబర్ దేవినేని సులోచన గారు,జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు మండవ అన్వేష్ ,గన్నవరం నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు లావు వంశీ కృష్ణ, గన్నవరం మండల తెలుగు యువత అధ్యక్షులు చీమలదండు శివ రామకృష్ణ ,గన్నవరం మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ అబుల్యాజ్ ,గన్నవరం మండల పార్టీ తెలుగు మహిళా అధ్యక్షులు చికవరపు నాగమణి గన్నవరం మండల ఐటిడిపి అధ్యక్షుడు చిట్టూరి వెంకటేశ్వరరావు, బుద్ధవరం గ్రామ పార్టీ అధ్యక్షుడు గూడవల్లి భవాని ప్రసాద్ ,ప్రముఖ లాయర్ సోము తదితరులు పాల్గొన్నారు. తొలుత ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించారు.

గన్నవరంలో..

తిరువూరులో..

పెదపారుపూడిలో..

ఏకొండూరులో..

కంచికచర్లలో..

పెడనలో..

విసన్నపేటలో..

అవనిగడ్డలో..

ఘంటసాలలో..

తిరువూరు: మహానేత తెలుగు దేశం పార్టీ రూపకర్త నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలు కొత్తపల్లి ఆనంద స్వరూప్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. మధిర రోడ్డు ఎన్టీఆర్ విగ్రహానికి తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పాత తిరువూరు ఎన్టీఆర్ విగ్రహానికి, కూరగాయల మార్కెట్ యార్డ్ లోని ఎన్టీఆర్ విగ్రహానికి అన్నా క్యాంటీన్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తొమ్మిది నెలలోనే పార్టీని అధికారంలోకి తెచ్చిన మహా నాయకుడు నందమూరి అన్నారు. మహిళలకు సమాన హక్కు కల్పించిన నేత అన్న ఎన్టీఆర్ అన్నారు.పేదలకు కూడు గూడు గుడ్డ కావాల్సినన్ని కిలో బియ్యం రెండు రూపాయల పథకం పెట్టారు అన్నారు, ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆర్గానిక్ ప్రోడక్ట్ సర్టిఫికేషన్ అథారిటీ చైర్మన్ శావల దేవదత్తు,తెలుగుదేశం సీనియర్ నాయకులు తాళ్లూరు రామా రావు,సుంకర కృష్ణమోహన్, కందిమల్ల శేషగిరిరావు,షేక్ అబ్దుల్ హుస్సేన్, మరకల కృష్ణకుమారి, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

పెదపారుపూడి: విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని పురస్కరించుకుని స్వర్గీయ ఎన్టీఆర్ జన్మించిన పామర్రు మండలంలోని నిమ్మకూరు గ్రామంలో ఎన్టీఆర్ దంపతుల విగ్రహాలకు పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా పూలమాలలు వేసి ఘనంగా శనివారం నివాళులర్పించారు. అదేవిధంగా పెదపారుపూడి మండలంలోని వెంట్రప్రగడ గ్రామ టిడిపి కార్యాలయంలో ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మిఠాయిలు, పండ్లు ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ, మండల, గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

కూచిపూడి: టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి పద్మశ్రీ డాక్టర్ ఎన్టీ రామారావు 29వ వర్ధంతి వేడుకలు మొవ్వ మండలంలో శనివారం నిర్వహించారు. మొవ్వ సెంటర్లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద, తెలుగుదేశం పార్టీ స్తూపం వద్ద నిర్వహించిన వేడుకలలో సాగునీటి వినియోగదారుల అధ్యక్షులు తాతినేని పూర్ణచంద్రరావు (బార్లపూడి), మండవ వెంకటేశ్వరరావు(మొవ్వ), తాతా నారాయణరావు (కాజ) లతోపాటు నాయకులు మండవ(బుజ్జి)కోటేశ్వరరావు, మండవరత్నగిరిరావు, మండవ గోపి తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు, పెదముత్తేవిలో మండల పార్టీ అధ్యక్షులు లింగమనేని రామలింగేశ్వర రావు, సర్పంచ్ ఉప్పలపాటి నాగలక్ష్మి ప్రసన్న కిరణ్ దంపతులు, పెదపూడి పార్టీ స్థూపంవద్ద మండలపార్టీ కార్యదర్శి వీరంకి తులసీదాస్, మాజీ సర్పంచ్ తాతా ప్రభాకరరావు, పార్టీ నాయకులు పరుచూరి సుధాకరరావు తదితరులు పాల్గొని నిర్వహించారు ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి తెలుగుదేశం పతాకాలను ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. మండలం లోని భట్లపెనుమర్రు, అవురుపూడి, నిడుమోలు, కాజ, కోసూరు, పెదముత్తేవి, కొండవరం, 21 గ్రామాలలో ఈ వేడుకలు ఆర్భాటంగా నిర్వహించారు.

కంచికచర్ల: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని కంచికచర్ల తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు కోగంటి బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రక్తదానం చేశారు.

ఏ కొండూరు: నట సార్వభౌమ, తెలుగు రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలను శనివారం ఏ కొండూరు మండలంలోని ఏ కొండూరు, రామచంద్రా పురం, చీమలపాడు, రేపూడి, కృష్ణరావుపాలెం,

పమిడిముక్కలలో..

కూచిపూడిలో..

పోలిశెట్టి పాడు, కభంపాడు, గోపాలపురం జిల్లకుంట, వల్లంపట్ల, పెద్ద తండా, గ్యమ కేశ్య తండా, కుమ్మరి కుంట రే పూడి తండా, మాధవరం, చైతన్య నగర్ తండా, కోడూరు, తదితర గ్రామాల్లో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు గడ్డీ కృష్ణా రెడ్డి ఆయా గ్రామాల టీడీపీ పార్టీ అధ్యక్షులు అధ్వర్యంలో నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కరణం, పట్వారి వ్యవస్థలను రద్దు చేసి నూతన ఒరవడి తీసుకు వచ్చిన నాయకుడు ఎన్టీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డి. సి కమటి చైర్మన్ కే. కోటేశ్వర రావు, మాజీ ఏఎంసీ చైర్మన్ అలవాల రమేష్ రెడ్డి, పిన్నమనేని శ్రీనివాసరావు, న్యాయంపల్లి రామకృష్ణ. వంట శ్రీను బి గోపరాజు

బి. పిక్లా నాయక్, భూక్యా రమేష్, వనపర్ల డేవిడ్ రాజు పాల్గొన్నారు.

అవనిగడ్డ: పారిశ్రామికవేత్త, సేవా తత్పరుడు విక్కుర్తి శ్రీనివాస్ నేతృత్వంలో అవనిగడ్డలో ఎన్టీఆర్ 29వవర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విక్కుర్తి శ్రీనివాస్ తన కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి శనివారము పూల మాలలు వేసి నివాళులర్పించారు. తెలుగు ప్రజల ఆత్మ గౌరవం కోసం తుదికంటా పోరాడిన గొప్ప మనిషి ఎన్టీఆర్ అని, తెలుగుదేశం పార్టీని స్థాపించి రాష్ట్రంలో సంక్షేమ ఫలాలను నేరుగా పేదలకు అందించడం ప్రారంభించిన గొప్ప మానవతా వాది ఎన్టీఆర్ అని ఈ సందర్భంగా విక్కుర్తి శ్రీనివాస్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో విక్కుర్తి రాంబాబు, న్యాయవాది రామకృష్ణ, బర్మా శ్రీను, పులిగడ్డ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

విస్సన్నపేట టౌన్: ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని, మండలంలోని పలు ప్రాంతాల్లో ఆయనకు టీడీపీ శ్రేణులు ఘనంగా నివాళులర్పించాయి. స్థానిక గాంధీ బొమ్మ సెంటర్, రెడ్డిగూడెం రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహాల వద్ద జరిగిన కార్యక్రమంలో జిల్లా టీడీపీ నాయకుడు నెక్కళపు శ్రీనివాసరావు(డాబా శ్రీను) ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల నాయకులు ఆకుల రాధాకృష్ణ, మర్రిబోయిన వెంకటేశ్వరరావు, నాదెళ్ల నాగమణి, మురుగుల ప్రసాద్, రామకృష్ణ(లలిత), సాంబా రు నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. కొర్లమండలో కవులూరి రాజా, కలగరలో వల్లభనేని భాస్కరరావు, తుమ్మలపల్లి అనిల్, గరిమెళ్ల లోకేశ్వరరావు, తెల్లదేవరపల్లిలో రాయల సుబ్బారావుల ఆధ్వర్యంలో, తాతకుంట్లలో ఎన్.టి.వెంకటేశ్వరరావు, మేడా రాజశేఖర్, కోలేటి రంగారావుల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు.

పమిడిముక్కల: తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహెూన్నత వ్యక్తి స్వర్గీయ ఎన్టీఆర్ అని వక్తలు కొనియాడారు. శనివారం కపిలేశ్వరపురంలో ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఆయన సేవలను గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో లంక ఫణీంద్ర చిగురుపాటి జగదీష్ తాతానేని రమేష్ కొల్లిపర శివ శంకర్(బాబి) అభిమానులు పాల్గొన్నారు.

ఘంటసాల : సంక్షేమ ఫలాలు అందించిన ఘనుడు స్వర్గీయ ఎన్టీఆర్ రామారావు అని ప్రముఖ పారిశ్రామికవేత్త విక్కుర్తి శ్రీనివాస్ అన్నారు.

ఘంటసాల మండలం శ్రీకాకుళం గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి, దివంగత ఎన్టీ రామారావు విగ్రహానికి పలువురు ప్రముఖులతో కలిసి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా విక్కుర్తి మాట్లాడుతూ నటసార్వభౌమ పద్మశ్రీ ఎన్టీ రామారావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అహర్నిశలు శ్రమించారని కొనియాడారు. 1982లో తెలుగు దేశం పార్టీని స్థాపించి 9 నెలల కాలంలోనే పార్టీని అధికారంలోకి తెచ్చి గిన్నిస్ బుక్ లో రికార్డు సాధించిన ఘనత ఎన్టీఆర్ దేనని తెలిపారు. ప్రజల సంక్షేమమ, అభివృద్ధికి పథకాలు అందించి వారి హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించిన మహనేత రామారావు అని, అవనిగడ్డ నియోజకవర్గంలో టీడీపీ అభివృద్ధికి అందరూ కృషి చేయాలని విక్కుర్తి పేర్కొన్నారు. ముందుగా శ్రీకాకుళేశ్వర స్వామివారిని దర్శించుకున్న ప్రముఖ పారిశ్రామికవేత్త విక్కుర్తి శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో విక్కుర్తి రాంబాబు, విక్కుర్తి రామకృష్ణ, బర్మా శ్రీను, పులిగడ్డ చంద్ర, టీడీపీ సీనియర్ నేత మేకా శ్రీనివాసరావు, పోతన ఆంజనేయులు, అంబటి నాగరాజు పోతన రమేష్, గాజుల సత్యనారాయణ, కొండవీటి ఏడుకొండలు, పోలిమెట్ల సురేష్, రాచూరి రాజశేఖర్, తోడేటి సుధీర్, కొక్కిలిగడ్డ మధుమోహన్ ప్రసాద్, విక్కుర్తి యువసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పెడన: నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు ఎన్టీఆర్ అని రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు అన్నారు. ఈ మేరకు పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని బస్టాండ్ సెంటర్ సమీపంలో గల తెలుగుదేశం పార్టీ స్తూపం వద్ద స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి, సోడి దిక్కుల్లో ఉన్న అన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి వేణుగోపాలరావు నాయకులు కార్యకర్తలతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వేణుగోపాలరావు మాట్లాడుతూ ఎన్టీఆర్ యొక్క ఆశయాలను అనుసరించే ప్రతి వ్యక్తి ప్రజా నాయకుడిగా ప్రజల మధ్యలో నిలుస్తారని వేణుగోపాలరావు అన్నారు. తెలుగు సినీ చరిత్రలో సాటిలేని కథ నాయకుడిగా అభిమానులు గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు.

నటుడుగానే కాకుండా దర్శకుడుగా, నిర్మాతగా, స్టూడియో అధినేతగా, రాజకీయవేత్తగా, ముఖ్యమంత్రిగా ఎవరికి సాధ్యం కానీ రికార్డులను సృష్టించారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎక్కల. శ్యామలయ్య, ప్రధాన కార్యదర్శి వాహెబ్ ఖాన్, మాజీ వైస్ చైర్మన్ హన్ను, కమ్మగంటి వెంకటేశ్వరరావు, చందన. నారాయణరావు, బూసం. ఆనందరావు, పరసా. జితేంద్ర, తమ్మా. భీమయ్య, బెజవాడ నాగరాజు, కుర్షి ది బేగం, మహమ్మద్ సులేమాన్ దాదా తదితరులు పాల్గొన్నారు

చెత్త కుప్పలు లేని గ్రామంగా ఎనికేపాడు

విశాలాంధ్ర-గన్నవరం: చెత్తకుప్పలు లేని గ్రామంగా ఎనికేపాడును తీర్చిదిద్దాలని కార్యదర్శి ఎం.ఎస్. విద్యాధర్ అన్నారు. ప్రభుత్వం చేపట్టిన ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర ఎనికేపాడులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెత్తను పొడి, తడి చెత్తగా వేరు చేయాలని అన్నారు. గ్రామం శుభ్రంగా ఉంటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. చెత్తలేని గ్రామంగా తీర్చిదిద్దే బాధ్యత కార్మికులపైె ఉందన్నారు. సర్పంచి ఆర్ పూర్ణ చంద్రరావు, వార్డు సభ్యులు, అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

జాతీయస్థాయిలో మూడో ర్యాంక్ సాధించిన శారదా విద్యా సంస్థల విద్యార్థి

విశాలాంధ్ర-విజయవాడ ఎడ్యుకేషన్ : శారదా విద్యా సంస్థలలో సీనియర్ ఇంటర్ ఎమ్.పి.సి చదువుతున్న విద్యార్థి ఎ.వెంకటసాయి నిఖిల్ ఇటీవల కె.ఎల్. యూనివర్సిటీ వారు నిర్వహించిన ఫేజ్-1 ఎంట్రన్స్ ఎగ్జామ్లో జాతీయ స్థాయిలో 3వ ర్యాంకును సాధించాడు. ప్రతియేటా కె.ఎల్. యూనివర్సిటీ నిర్వహించిన ఎంట్రన్స్ పరీక్షల్లో జాతీయ స్థాయిలో తమ కళాశాల విద్యార్థులు ఉత్తమ ర్యాంకులను సాధిస్తున్నారన్నారు. ఈ సంవత్సరం కూడా తమ కళాశాల విద్యార్థి 3వ ర్యాంకును సాధించడం గర్వంగా ఉందని, శారద విద్యాసంస్థల ఛైర్మన్ డా.వై రమేష్ బాబు, మేనేజింగ్ డైరెక్టర్ వై.శారదాదేవి, ఎ.వెంకటసాయి నిఖిల్ను అభినందించారు. ప్రతి ఒక్కరు నిఖిల్ను ఆదర్శంగా తీసుకొని మంచి ఫలితాలను సాధించాలని తెలుపుతూ కళాశాల అడ్వైజర్ ఈ.యస్.ఆర్.కె.ప్రసాద్, కళాశాల జి.యమ్.జి.వి రావు తెలిపారు.

సంగీత సాహిత్యాల మాధుర్యం చిత్ర గీతాలాపనం

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్: ఎన్టీఆర్ ప్రణవి మ్యూజికల్ అకాడమీ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం హనుమంతరాయ గ్రంథాలయం కళావేదికపై ఎన్టీఆర్ చిత్రాలలోని చిత్ర గీతాలతో జరిగిన సినీ సంగీత విభావరి సంగీత సాహిత్యాల మాధుర్యాన్ని పంచుతూ సాగింది. అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు కారుమంచి రాజు నేతృత్వంలో దామోదర గణపతి, మేకప్ మాన్ ఆర్ రాజు లు పర్యవేక్షించారు. గాయని గాయకులుగా సుహాసిని, బి మల్లేశ్వరి, కృష్ణసంధు, శ్రేయ, రసూల్ బాబు, రామభద్రకుమార్, శ్రీనివాసరావు, లక్ష్మణ్ నాయక్, రమణ బాబు, శాక్సోఫోన్ విద్వాంసుడు డాక్టర్ సురేష్ శృతిలయల సమ్మిళితంగా శ్రోతలకు పాటలను పాడి వినిపించారు. అతిథులుగా ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, టిడిపి రాష్ట్ర నాయకులు పెరుమాళ్ళ గురునాథం, నవనీతం సాంబశివరావు, ముప్పా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొని తెలుగువారి ఆత్మగౌరవాన్ని విశ్వవ్యాపితం చేసిన ఘనత ఎన్టీఆర్ కు దక్కుతుందని అన్నారు.

రైతు ఉద్యమానికి మద్దతునిస్తున్నాం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: దేశవ్యాప్తంగా దల్లేవాల్కు మద్దతుగా రైతులు చేస్తున్న ఉద్యమానికి తమ సంఘం మద్దతునిస్తున్నట్లు అఖిలభారత కిసాన్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి డి.హరినాథ్ తెలిపారు. రైతులు 53రోజులుగా చేస్తున్న నిరాహారదీక్షలకు మద్దతుగా సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఈనెల 26న జరిగే ట్రాక్టర్ల ర్యాలీ కార్యక్రమంలో తాము పాల్గొంటామన్నారు. ఎన్డీయే ప్రభుత్వంలో భాగస్వాములుగా వ్యవహరిస్తున్న చంద్రబాబు, పవన్కల్యాణ్ రైతులకు న్యాయం చేసేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవటంలో విఫలమయ్యారని విమర్శించారు.

తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-బంటుమిల్లి: టీడీపీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరావూరావు 29వ వర్ధంతి కార్యక్రమం మండల పరిధిలోని అర్తమూరు గ్రామంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యతిథిగా పాల్గోన్న పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్ తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక మహావ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. కోట్లాది మంది పేద, బడుగు వర్గాల ఉద్ధరణ కోసం ఆయన తీసుకున్నవంటి చర్యలు నేడు ఫలితాలిస్తున్నాయన్నారు. ఎన్టీఆర్ ప్రభావం కోట్లదిమంది భారతీయుల్లో నిలిచి పోయిందన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో పరిపాలన సజావుగా సాగుతూ అభివృద్ధి, సంక్షేమం ఉరకలె త్తుతా ఉన్న స్థితిని మనం చూస్తున్నామన్నారు. కూటమి నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

తెలుగువాడి ఖ్యాతిని ప్రపంచానికి చాటిన ఎన్టీఆర్

విశాలాంధ్ర- కంచికచర్ల: తెలుగు వాడి ఖ్యాతిని నలు దిశల వ్యాప్తి చేసిన మహనేత, టీడీపీ వ్యవస్థాపకులు, ద్వి రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రి, కళామతల్లి ముద్దుబిడ్డ స్వర్గీయ నందమూరి తారక రామారావు ఒక్కరేనని మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు పేర్కొన్నారు. నందిగామ శాసన సభ్యురాలు ప్రభుత్వం విప్ తంగిరాల సౌమ్య ఆదేశానుసారం నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలు మండలంలోని పలు గ్రామాలతో కంచికచర్ల పట్టణ పరిధిలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక చెవిటికల్లు సెంటర్ నందుగల ఎన్టీఆర్, స్వర్గీయ దేవినేని వెంకట రమణ విగ్రహాలకు అలాగే స్థానిక టిడిపిపార్టీ కార్యాలయంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం చెవిటికల్లు సెంటర్ నందు పెద్ద ఎత్తున పేదలకు అన్నదానం నిర్వహించారు. ఆయన స్థాపించిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సభ్యత్వం నేడు కోటి మంది పైగా నమోదు అయినట్లు కోగంటి బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ,సీనియర్ పార్టీ నాయకులు డాక్టర్ పుల్లగూర ప్రభాకర్ రావు,గుత్త రత్నం, క్లస్టర్ అధికారి తాడపనేని లక్ష్మణరావు, ఎంపీటీసీ సభ్యులు నన్నపనేని నరసింహారావు, గుర్రం రామకృష్ణ, మండల టిడిపి ఉపాధ్యక్షులు పంచాయతీ వార్డు మెంబర్ గుత్త ఓంకార్, గూడవల్లి గణేష్, టౌన్ పార్టీ అధ్యక్షులు వేమా వెంకట్రావు, నంబూరు నాగేశ్వరరావు,జనసేన పార్టీ నాయకులు దేవి రెడ్డి శ్రీనివాసరావు, మైనార్టీ నాయకులు షేక్ దిలావర్, వేమా కిషోర్,బుడ్డి సూర్యప్రకాష్, శేషం కనక రత్నం,పరిటాల రాము,అబ్బూరి నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

పగిలిన పైపులైను.. తాగు నీటికి ఇక్కట్లు

విశాలాంధ్ర-అవనిగడ్డ: కొత్తపేట తిప్ప పాలెం గ్రామాలకు గత రెండు రోజులుగా కొళాయి నీళ్లు రాక ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. కొత్తపేట సమీపంలో మంచినీటి పైపులైను ధ్వంసమైంది పంచాయతీ సిబ్బంది వరమతులు చేపట్టి పని పూర్తికాకుండానే మధ్యలో నిలిపివేయడంతో త్రాగునీరు వృధాగా డ్రైనేజీలోకి పోతున్నాయి ఒక పక్క నీరు లేక గ్రామస్తుల అవస్థలు పడుతుంటే ఈ విధంగా వారికి వెళ్ళవలసిన నీరు డ్రైను పాలు కావడం గ్రామస్తులను కలిసివేస్తుంది, పంచాయతీ సిబ్బంది నిర్వాకం పై గ్రామస్తులు మండి పడుతున్నారు, అధికారులు స్పందించి పైపు మరమ్మత్తులు చేపట్టాలని ఈ రెండు గ్రామాలకు తాగునీటిని సక్రమంగా విడుదల చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సబ్జైల్ తనిఖీ

విశాలాంధ్ర-గిద్దలూరు : జిల్లా కోర్టు ఆదేశాల మేరకు గిద్దలూరు మండల న్యాయ సేవాధికార సంస్థ సూచనల మేరకు గిద్దలూరు పట్టణంలోని సబ్ జైల్ను ప్యానల్ న్యాయవాది సి.హెచ్.పోలయ్య, పారాలీగల్ వలంటీర్ అద్దంకి. మధుసూధనరావు శనివారం తనిఖీ నిర్వహించారు.

20 నుంచి జీ తెలుగులో మంతెన సత్యనారాయణ రాజు ఆరోగ్యమే మహాయోగం

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : ఈనెల 20వ తేదీ నుంచి ప్రముఖ ఆరోగ్య సలహాదారులు మంతెన సత్యనారాయణ రాజు అందించే ఆరోగ్యమే మహాయోగం కార్యక్రమం జీ తెలుగులో పునః ప్రారంభిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆరోగ్య సలహాలు, సూచనలతో సంపూర్ణ ఆరోగ్యాన్ని పెంపొందించుకునే సమగ్ర సమాచారం అందించే కార్యక్రమంగా పేర్కొన్నారు. 1278 ఎపిసోడ్స్ సుదీర్ఘకాలంపాటు ప్రసారమైన ఆరోగ్యమే మహాయోగం అశేష ప్రేక్షకాదరణ అందుకుందన్నారు. మరింత సమగ్ర సమాచారం, సరికొత్త సందేహాలు, సలహాలతో ఆరోగ్యమే మహాయోగం కార్యక్రమం ఈనెల 20వ తేదీ నుంచి సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు ఉదయం 8:30 గంటలకు, మీ జీ తెలుగులో ప్రసారమవుతుందన్నారు. ఈ కార్యక్రమానికి అన్నపూర్ణ వ్యాఖ్యాతగా వ్యవహరించనుండగా ప్రముఖ ఆరోగ్య సలహాదారులు మంతెన సత్యనారాయణ రాజు ప్రేక్షకుల సమస్యలు, సందేహాలకు సరైన సలహాలు అందిస్తారన్నారు. సంపూర్ణ ఆరోగ్యకరమైన జీవితానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో, శారీరక, మానసిక ఆరోగ్యానికి జీవన శైలిలో చేసుకోదగిన సూచనలు ఈ కార్యక్రమం ద్వారా పొందవచ్చన్నారు. జీ తెలుగు అందిస్తున్న ఆరోగ్యమే మహాయోగం కార్యక్రమాన్ని తప్పక చూడాలన్నారు.

పల్లగిరిలో వైసీపీ కార్యకర్త దారుణ హత్య

కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



విశాలాంధ్ర-నందిగామ : కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి నియోజకవర్గంలో అలజడులు అక్రమ కేసులు హత్య కాండలు జరగటం సర్వ సాధారణమైపోయిందని నందిగామ మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్రావు అన్నారు. నందిగామ మండల పరిధిలోని పల్లగిరి గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్త నాగుల్ మీరాపై హత్య జరిగిందని తెలియగానే హుటహుటిన సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి సంఘటనలు కూటమి ప్రభుత్వం వచ్చాక జరగటం సర్వసాధారణమైందని ఒక మనిషి ప్రాణాన్ని తీసేంత కర్కశంగా వారి పాలన ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల ముప్పాళ్ళ గ్రామంలో జరిగిన సంఘటన మరవక ముందే మరో హత్య జరగటం ఇది కూటమి ప్రభుత్వ హత్య రాజకీయంగా పేర్కొన్నారు. హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

విజయవాడలో ఎమ్మడి సిల్వర్ జ్యువెలరీ షోరూం ప్రారంభం

విశాలాంధ్ర -విజయవాడ లబ్బీపేట : ఎమ్మడి సిల్వర్ జ్యువెలరీ, విజయవాడలో తమ ప్రత్యేక షోరూమ్ను శనివారం ప్రారంభించినట్లు వెల్లడించింది. వైభవోపేతమైన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నటి మీనాక్షి చౌదరి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సంస్థ సిఇఒ ఎమ్మడి సునీత ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. విజయవాడలోని ఈ ప్రతిష్టాత్మక షోరూమ్ దేశంలోనే అత్యుత్తమ వెండి ఆభరణాలకు ప్రధాన గమ్యస్థానంగా ఎమ్మడి స్థానాన్ని పునరుద్ఘాటిస్తుందన్నారు. అత్యుత్తమ పనితనం మరియు సృజనాత్మకతకు ప్రసిద్ధి చెందిన ఈ బ్రాండ్, సంప్రదాయం ఆధునికతను మిళితం చేసే డిజైన్లతో బ్రైడల్ సిల్వర్ జ్యువెలరీలో ప్రత్యేకత కలిగి ఉందన్నారు.ఈ సందర్భంగా తన కుటుంబ సభ్యులతో కలిసి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రమేష్ ఎమ్మడి మాట్లాడుతూ "ఎమ్మడి సిల్వర్ జ్యువెలరీ ద్వారా తాము భారతదేశంలో అతిపెద్ద బ్రైడల్ సిల్వర్ జ్యువెలరీ బ్రాండ్ను ప్రదర్శించడం పట్ల సంతోషంగా ఉన్నామన్నారు. నేటి మార్కెట్లో అత్యధిక డిమాండ్ ఉన్న విభాగాలలో ఒకటైన బ్రైడల్ సిల్వర్ జ్యువెలరీకి పెరుగుతున్న డిమాండ్ను తీర్చడానికి ఈ అసాధారణ షోరూమ్ ప్రత్యేకంగా తీర్చిదిద్దబడిందన్నారు.

గ్రామాల్లో స్వచ్ఛతా దివస్ కార్యక్రమం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: మండలంలోని అన్ని గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వచ్ఛతా దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా పలు కూడళ్లలో అధికారులు గ్రామస్తులతో సమావేశమై, గ్రామాలను శుభ్రంగా ఉంచుకోవటం ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించి, వారిచే ప్రతిజ్ఞ చేయించారు.ఎంపీడీవో సిహెచ్.చిన్నరాట్నాలు, తహశీల్దారు కె.లక్ష్మీకల్యాణి, ఈవో హరికృష్ణ పాల్గొన్నారు.

అమరావతి అభివృద్ధిపై ఫొటోగ్రఫీ పోటీలు

విశాలాంధ్ర-విజయవాడ: అమరావతి అభివృద్ధిపై ఫొటోగ్రఫీ పోటీలు-2025 ఘనంగా జరిగాయి. శనివారం బందరురోడ్డులోని బాలోత్సవ భవన్లో అమరావతి ఫెస్టివల్ సొసైటీ, ఇండియా ఇంటర్నేషనల్ ఫొటోగ్రాఫిక్ కౌన్సిల్,ఫొటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలలో గౌరవ అతిథిగా హాజరైన డాక్టర్ జి.సురేంద్ర మాట్లాడుతూ చిత్ర నైపుణ్యతను మెరుగుపరచుకోవడానికి ఈ పోటీలు ఉపయోగకరంగా ఉండటం సంతోషకరమన్నారు. శ్రీనివాసరెడ్డి వృత్తితో పాటు తోటి ఫోటోగ్రాఫర్లకు మనో ధైర్యాన్ని నింపడానికి అవార్డులతో సత్కరించి ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. నిర్వాహకులు టి.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గడిచిన దశాబ్దకాలంలో అమరావతి అభివృద్ధి కల్చరల్ మీద కాంపిటీషన్ పోటీలను వచ్చే 2026లో కూడా నిర్వహిస్తామని తెలిపారు. పోలవరపు సాంస్కృతిక సమితి అధ్యక్షుడు గోళ్ళనారాయణరావు మాట్లాడుతూ అమరావతి అభివృద్ధి చెంది అనేకమందికి ఉపాధి కల్పించే దిశగా ఎదిగి దేశంలో గుర్తింపు రావాలని ఆకాంక్షించారు.అమరావతి ఫెస్టివల్ సొసైటీ ఛైర్మన్ కె.పట్టాభిరామయ్య మాట్లాడుతూ ప్రాచీన స్మృతులకు ప్రతీక అయిన అమరావతి గొప్పదనాన్ని ఫొటోగ్రఫీ ద్వారా తెలియజేసిన ఫొటోగ్రాఫర్లకుఅభినందనలు తెలిపారు. న్యాయనిర్ణేతలుగా డాక్టర్ సురేంద్ర గుళ్ళపల్లి, డాక్టర్ ఎన్.వెంకటనారాయణ, గోళ్ళనారాయణరావు, టి.శ్రీనివాసరెడ్డి వ్యవహరించారు. తొలుత విజేతలైన ఫొటోగ్రాఫర్లకు అవార్డులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో ఫొటోగ్రాఫర్లు, ఫొటో జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

3వ ఎడిషన్ తో తిరిగొచ్చిన రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్

విశాలాంధ్ర- గుంటూరు: సమకాలీన హిప్-హాప్ బీట్స్ తో బాలీవుడ్లో ప్రసిద్ధి చెందిన శ్రావ్యమైన గీతాలను మిశ్రమం చేసిన తమ మూడవ ఎడిషన్ కోసం సీగ్రామ్ రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ మళ్లీ వచ్చింది. ఈ సీజన్ ను మిర్చి తయారు చేస్తుండటంతో, ఈ లీనమయ్యే మ్యూజిక్ ఫెస్టివల్ ఈ నెల 14న ముంబైలో జరిగిన ప్రత్యేక మీడియాప్రివ్యూలో రాబోతున్న శ్రేణిని ప్రదర్శించింది. ఈ విలక్షణమైన సాంస్కృతిక కలయిక సంప్రదాయబద్ధమైన, ఆధునిక భారతదేశపు సంగీతం యొక్క కూడలిని పునర్నిర్వచించడం కొనసాగించింది. బ్రాండ్ యొక్క 'లివింగ్ ఇట్ లార్జ్ లీ' సిద్ధాంతానికి చిహ్నంగా నిలిచింది. ఈ ఫెస్టివల్ హైదరాబాద్, ముంబయి, గురుగ్రామ్, గౌహతి నాలుగు ప్రధాన యువ కేంద్రాల్లో ప్రయాణించింది.

సామ్‌సంగ్ హెల్త్ యాప్‌లో వ్యక్తిగత ఆరోగ్య రికార్డుల ఫీచర్

విశాలాంధ్ర- విజయవాడ (వన్‌టౌన్): భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్‌సంగ్ వినియోగదారులు తమ ఆరోగ్యాన్ని మరింత సమగ్రంగా నిర్వహించడంలో సహాయపడటానికి సామ్ సంగ్ హెల్త్ యాప్‌లో హెల్త్ రికార్డ్స్ ఫీచర్‌ను జోడించినట్లు ప్రకటించింది. వినియోగదారులు తమ ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ ను నేరుగా సామ్‌సంగ్ హెల్త్ మొబైల్ యాప్ ద్వారా సృష్టించి యాక్సెస్ చేయడానికి హెల్త్ రికార్డ్స్ ఫీచర్ వీలు కల్పిస్తుంది. భారతదేశం అంతటా ఆరోగ్య సంరక్షణ సంస్థలు రూపొందించే తమఆరోగ్య డేటాను వినియోగదారులు ఇప్పుడు సులభంగా నిర్వహించవచ్చు. ఇది వ్యక్తులు తమ వ్యక్తిగత ఆరోగ్య రికార్డులను నిర్వహించే విధానాన్ని మారుస్తుంది.

బైక్ వేగంగా నడపొద్దన్నందుకు కత్తితో దాడి

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: బైక్ వేగంగా నడపొద్దన్నందుకు ఓ వ్యక్తిపై మరో ఇద్దరు యువకులు కత్తితో దాడికి పాల్పడ్డారు. ఈ ఘటన శనివారం విజయవాడ టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పాత రాజరాజేశ్వరిపేటకు చెందిన గబ్బరి(42) అప్సర థియేటర్ సమీపంలో చెవిలో గుబిలి తీస్తూ జీవనం సాగిస్తుంటాడు. పనికి ఉదయం వెళ్లి సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చాడు. అదే ప్రాంతానికి చెందిన యువకులు ఫతావుల్లా, ఇంతియాజ్‌లు బైక్ వేగంగా నడిపారు. ఈక్రమంలో ఇళ్లళ్ల వద్ద బైక్ వేగంగా నడపొద్దన్నాడు. ఆగ్రహానికి గురైన యువకులు అరటిపండ్లు కొట్టే కత్తి తీసుకుని వచ్చి అతని పై దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో మెడ, చెంప పై తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు వెంటనే 108 అంబులెన్స్ సహాయంతో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. బాధితుడు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

రహదారి భద్రతా నియమాలు పాటించండి : ఆర్డీఓ

విశాలాంధ్ర-నందిగామ : రహదారి భద్రతా నియమాలు పాటించాలని ఆర్డీవో పద్మావతి అన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా శనివారం వివిధ ప్రాంతాలలో ఉచిత కంటి వైద్య శిబిరాలను నిర్వహించామని ఆమె తెలియజేశారు. ముందుగా నందిగామ ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయంలో, ప్రభుత్వ ఏరియా హాస్పిటల్, స్వర టోల్‌ప్లాజా నందు, నందిగామకు చెందిన కె.ఎం.ఆర్(స్వర) హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య,కంటి శిబిరాన్ని నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్రైవర్లు ప్రతి ఆరు నెలలకు ఒకసారి కంటి చూపు, బిపి, షుగర్ పరీక్షలు చేయించుకొని జాగ్రత్తలు తీసుకొన్నట్లైతే ప్రమాదాలు జరగవని తెలిపారు. సహాయ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కె.జయచంద్ర మాట్లాడుతూ అధిక వేగంతో వాహనం నడపకూడదని, డ్రైవర్లు యూనిఫార్మ్‌లో ఉండాలని, వాహనాల పత్రాలు ఫోర్స్ లో ఉంచుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని తెలియజేశారు. డాక్టర్ మహేష్ మాట్లాడుతూ రహదారిపై ప్రమాదం జరిగినప్పుడు, ప్రమాద బాధితులను రక్షించడంలో మొదటి 60 నిమిషాలు ప్రమాద తీవ్రతను తగ్గించడానికి, మరణాలు తగ్గించడానికి చాలా కీలకమని, ప్రమాదం జరిగిన వెంటనే ఆ ప్రాంతంలో సంచరిస్తున్న వారు ఎవరైనా బాధితులకు సహాయం చేసి హాస్పిటల్‌కు తీసుకెళ్లినట్లయితే వారిని గుడ్ సమారిటన్‌గా గుర్తించి, సహాయము చేసిన వ్యక్తులకు గౌరవ సూచకంగా రూ.5వేలు పారితోషికం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి బివిఎస్‌కే ప్రభాకర లింగం, ప్రభుత్వ ఏరియా వైద్యశాల డాక్టర్ మౌనిష్, కంటి వైద్య నిపుణులు డాక్టర్ ఎం. శేషుకుమారి, స్వర,కె.యం. ఆర్ హాస్పిటల్ డాక్టర్లు అరవింద్ సూర్య, మహేష్, హాస్పిటల్ సిబ్బంది, అన్నపూర్ణ డ్రైవింగ్ స్కూల్, బోస్ డ్రైవింగ్ స్కూల్ విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎక్సైజ్ శాఖ అధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర

విశాలాంధ్ర - గుడివాడ : రాష్ట్ర ప్రభుత్వ, ఎక్సైజ్ శాఖ అదేశాల మేరకు నెలలో 3వ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఎక్సైజ్ సిఐ వెంకటరమణ నిర్వహించినట్లు తెలిపారు. శనివారం స్థానిక ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో సిబ్బందితో కలసి సిఐ కార్యాలయం, సమీపంలోని చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వ అదేశాల మేరకు స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. గుడ్లవల్లేర్ మండలంలోని కూరాడ గ్రామంలో అక్రమంగా మద్యం అమ్మకాలు నిర్వహిస్తున్న సీరం రాజశ్రీని అధుపులోకి తీసుకుని అమె వద్ద ఉన్న 5 మద్యం బాటిలను స్వాదినం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

స్విగ్గీ , ఆర్ హెచ్ ఏతో భాగస్వామ్యం

విశాలాంధ్ర - విజయవాడ: ఆహార పదార్థాలు వృధాను తగ్గించే లక్ష్యంతో స్విగ్గీ సర్వ్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ మేరకు స్విగ్గీ ప్రముఖ స్వచ్ఛంద సంస్థ రాబిన్ హుడ్ ఆర్మీ (ఆర్ హెచ్ ఏ) తో ఒక ఒప్పందం చేసుకుంది. ఈ సందర్భంగా స్విగ్గీ మార్కెట్ ప్లేస్ విభాగ హెడ్ రోహిత్ కపూర్, ఆర్ హెచ్ ఏ వ్యవస్థాపకులు నీల్ ఘోష్ మాట్లాడుతూ ఆహారం వృధాగా పోవడం తగ్గించడం, ఆ సమస్య పరిష్కరించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. స్విగ్గీ సర్వ్ ఆర్ హెచ్ ఏ భాగస్వామ్యం సాంకేతికతో పైలట్ దశ ఇప్పటికే ప్రోత్సాహకరమైన ఫలితాలను అందించిందన్నారు. 33 నగరాల్లో 2,000 కంటే ఎక్కువ భోజనాలు పునఃపంపిణీ చేయబడ్డాయని, 126 కంటే ఎక్కువ రెస్టారెంట్ భాగస్వాములు చేరారని చెప్పారు.ఈ సహకారం ద్వారా, రెండు సంస్థలు 2030 నాటికి 50 మిలియన్ల భోజనాలను అందించాలనే ప్రతిష్టాత్మక లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాయన్నారు.

గ్రామాల్లో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛదివస్

విశాలాంధ్ర - కూచిపూడి: ప్రతి మూడవ శనివారం గ్రామాల్లో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛదివస్ కార్యక్రమాన్ని చేపట్టాలని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశించడంతో మొవ్వ మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఈ వేడుకలు శనివారం నిర్వహించారు. దీనిలో భాగంగానే కూచిపూడి గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కొండవీటి వెంకటరమణ విజయలక్ష్మి, గ్రామపంచాయతీ (రెండవ వార్డ్) సభ్యుడు కావూరి పూర్ణచంద్రశర్మమొక్కలు నాటారు. ఈ సందర్భంగా పంచాయతీ సచివాలయాల వద్ద ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ.ఓ.పి.ఆర్.డి. ఎం ఎస్ కే పరమాత్మ, పంచాయతీ కార్యదర్శి కె.పుష్పనాధం, జూనియర్ అసిస్టెంట్ ఏ.ఆర్. ఫణీంద్ర సచివాలయ సిబ్బంది పి ఉమామహేశ్వరరావు, బి. వినోద్, డి వసుంధర, ఏ అరుణ, జి, భార్గవి, తెలుగుదేశం నాయకులు వెంపటి గోపాలకృష్ణ, యార్లగడ్డ పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం రహదారులు శుభ్రపరిచే కార్యక్రమాన్ని కొనసాగించారు. మండలంలోని 21 పంచాయతీలలో ఈ కార్యక్రమాలు సర్పంచులు, కార్యదర్శుల ఆధ్వర్యంలోనిర్వహించిప్రతిజ్ఞలు చేశారు. ఈ కార్యక్రమాలను ఎంపీడీవో జె విమాదేవి పర్యవేక్షించారు.

పేదలకు సరుకులు పంపిణీ

విశాలాంధ్ర - చల్లపల్లి: పురిటిగడ్డలోని ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో శనివారం చల్లపల్లిలోని రెండు ఎస్టీ ప్రాంతాల్లో జీవిస్తున్న 60 నిరుపేద కుటుంబాలకు లక్ష రూపాయల వ్యయంతో నిత్యావసర సరుకులు, దుప్పట్లను అందచేశారు. ఐవీఎం డైరెక్టర్ డాక్టర్ వేములపల్లి సురేష్ - రోజా దంపతులు, విదేశీ అతిథులు హిల్లరి, కారెన్లు పేదలకు సరుకులను అందచేశారు. ఐవీఎం ఆధ్వర్యంలో వృద్ధులు, వితంతువులు, నిరుపేదలకు క్రమం తప్పకుండా సాయం అందించటంతోపాటు ప్రతిభ కలిగిన పేదకుటుంబాల పిల్లల విద్యాభివృద్ధికి సహాయం అందిస్తున్న ఐవీఎం డైరెక్టర్ సురేష్ తెలిపారు.

లయన్స్ ఆధ్వర్యంలో నేత్రపరీక్షా శిబిరం

విశాలాంధ్ర -చల్లపల్లి: చల్లపల్లి లయన్స్‌క్లబ్ విశ్వేశ్వర్ నగర్ వారి ఆధ్వర్యంలో శనివారం స్థానిక మల్టీపర్పస్ సర్వీస్‌సెంటర్లో ఉచిత నేత్ర పరీక్ష శిబిరం జరిగింది. మచిలీపట్నంకు చెందిన చిన్నారి మహమ్మద్ కైర రహమ్మత్ పుట్టినరోజు సందర్భంగా తండ్రి రియాజ్, తాత సర్దార్ రహీంల సహకారంతో శిబిరం నిర్వహించారు. డాక్టర్ వెంకట్రావు పలువురికి నేత్రపరీక్షలు నిర్వహించి 12 మందిని ఐఓఎల్ ఆపరేషన్లకు ఎంపికచేసి గుడూరు సాయి నేత్రాలయంకు పంపారు. క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు రాయపాటి రాధాకృష్ణ, కస్తూరి వరప్రసాద్, నర్రా సాయిబాబు, కె.సుధాకరరావు, మత్తి సూర్యప్రకాశరావులు పాల్గొని శిబిరాన్ని పర్యవేక్షించారు.

ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు విచారణ

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : ఉప్పుగుండూరు గ్రామంలోని అంబేద్కర్ కాలనీ చెందిన కందుల ప్రవీణ్ ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడటానికి ఒంగోలులోని గోపాల్ నగరానికి చెందిన చెందిన ఓ యువ తితో పాటు ఆమె తండ్రి ఆమె స్నేహితురాలు కారణమంటూ ప్రవీణ్ తండ్రి డానియల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్థానిక పోలీసులు సదరు వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో శనివారం డిఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు ఉప్పుగుం డూం ్లలో విచారణ చేపట్టారు.

CHANGE OF NAME

I, SAPPA NIRMALA (Old Name) W/o. Edupalli Srinivas Rao (Late), residing at D.No. 77-87/1-7/2, 7th Cross Road, Prasanthi Nagar, Vijayawada, NTR District, A.P. I have changed my name as **Edupalli Vijaya Nirmala** (New Name), W/o. Edupalli Srinivas Rao (Late). Hereafter my name is known as **Edupalli Vijaya Nirmala** W/o. Edupalli Srinivas Rao (Late)

బార్ అసోసియేషన్ నుంచి అక్రమంగా సస్పెండ్ చేశారు: న్యాయవాది

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : బార్ అసోసియేషన్ నుంచి తనను అక్రమంగా సస్పెండ్ చేశారని అందుకు కారణమైన వారిపై ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ చర్యలు తీసుకోవాలని కాకినాడకు చెందిన న్యాయవాది వి.జగన్నాథ్ స్వామి విజ్ఞప్తి చేశారు. శనివారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాకినాడలో 28 సంలుగా న్యాయవా దిగ విధులు నిర్వహిస్తున్నానని 2023 డిసెంబర్‌లో కాకినాడ బార్ అసోసియేషన్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ల్యాండ్ టైటిలింగ్ ఏక్ట్‌ను వ్యతిరేకిస్తూ న్యాయవాదులు తమ విధులను బహిష్కరించాలని తీర్మానించి విధులను బహిష్కరించారు. అయితే నా క్లయింటు అయిన వి.సత్యనారాయణకు సంబంధం చిన ఒక సివిల్ దావా విషయమై తాను కోర్టుకు హాజరు కావలసి వచ్చినది. వృత్తి ధర్మమును దృష్టిలో వుంచుకుని గత ఏడాది జనవరి 10న క్లయింటు తరపున కోర్టు ఎదుట హాజరై ఇంజక్షన్ దావాను దాఖలు చేసాను, 12న, కాకినాడ బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ తీర్మానానికి అనుగుణంగా తనకు షోకాజ్ నోటీసు అందజేసి తనను సంజాయిషీ ఇవ్వాలని కోరారన్నారు. సుప్రీంకోర్టు జడ్జిమెంటు (హరీష్ ఉప్పల్ వెర్సస్ యూనియన్ ఆఫ్ ఇండియా),(ఏఐఆర్ 2003 ఎస్‌సి 739) ప్రకారము న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించరాదు. తమ నిరసనలను నల్ల బ్యాడ్జీలు ధరించడం ఇతర పద్ధతులలో మాత్రమే తెలియజేయాలని, అత్యవసర పరిస్థితులలో ఒక్క రోజు మాత్రమే విధులను బహిష్క రించుకోవచ్చని, ముందుగా జిల్లా జడ్జిగారి ముందు స్తు అనుమతి తీసుకోవాలని, ఒక వేళ కోర్టు విధులను బహిష్కరించిన సమయంలో ఎవరైనా న్యాయవాది కోర్టులో హాజరైనచో ఆ న్యాయవాదిని బార్ అసోసియేషన్ సంజాయిషీ కోరడం కాని, ఇతర చర్యలు తీసుకునే హక్కు లేదని,న్యాయవాదులకు కోర్టు విధులను బహిష్కరించే హక్కు లేదని, పలు సంధర్భాలలో సుప్రీంకోర్టు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తెలియజేసిందని అని తాను బార్ అసోసియేషన్ ఇచ్చిన షోకాజ్ నోటీసుకు సమాధానము ఇచ్చాను.అయినా తనను గత ఏడాది జనవరి 24న బార్ అసోసియేషన్ నుండి 05 సం.లు సస్పెండ్ చేశారన్నారు.తనకు జరిగిన అన్యాయాన్ని సుప్రీంకోర్టు,హైకోర్టు,పోర్టుపోలియో జడ్జి,ఎ.పి. బార్ కౌన్సిల్ కు తెలియపరిచానని అన్నారు.అంతేకాకుండా నష్ట పరిహారం ఇవ్వాలని కాకినాడ ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో సివిల్ ధావా దాఖలు చేశానన్నారు.ఎగ్జిక్యూటివ్ మెంబర్లపై చర్యలు తీసుకోమని కోరుతూ, కోర్టు ధిక్కరణ క్రింద హైకోర్టులో దాఖలు చేశానని అన్నారు.ఈనెల 17న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ న్యాయం చేయాలని కోరానన్నారు.ఈ సమావేశంలో జి.విశ్వేశ్వరరావు,వి. సత్యనారాయణ, కె.నగేష్ కుమార్ తదతరులు పాల్గొన్నారు.

గన్నవరం గ్రామ పంచాయతీ కార్యాలయం

గన్నవరం మండలం, కృష్ణాజిల్లా

ఆర్.ఓ.సి.నెం. 227/2025 **టెండరు ప్రకటన** తేది : 18-01-2025

కృష్ణాజిల్లా గన్నవరం మండలం, గన్నవరం గ్రామ పంచాయతీ పరిధిలో ఈ దిగువ తెల్పిన పనిని చేయుటకుగాను **ది. 22-01-2025న తేదీ బుధవారం ఉదయం గం. 11.00లకు** గన్నవరం గ్రామ పంచాయతీ కార్యాలయములో గ్రామ పంచాయతీ కార్యదర్శిగారిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని సీల్డు టెండర్లు స్వీకరించబడును. దాఖలు కాబడిన టెండర్లు అదేరోజు **మధ్యాహ్నం గం. 12.30ని.లకు** అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును. టెండరు ధరావత్తు క్రింద దిగువ తెల్పిన మొత్తములు చెల్లించి రశీదు టెండరు ఫారమునకు జతపర్చవలెను. టెండరు దాఖలు చేయువారు ముందుగా **రు.250/-లు** చెల్లించి టెండరు షెడ్యూలు **ది. 21-01-2025 తేదీన** పొందవచ్చును. ఇతర వివరములు కార్యాలయ పనివేళలందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	టెండరు ధరావత్తు
1.	ఆగిరిపల్లి రోడ్డులో కోనాయి చెరువు ప్రక్కన గల రోజువారీ వచ్చు నిల్వ ఉన్న చెత్తను గొల్లనపల్లి గ్రామంలోని ఒక ప్రైవేటు యజమాని స్థలంలోని గుంటల్లో డంప్ చేయుట.	రూ.5,000/-

(టెండరు షరతులకు లోబడి టెండర్లు ఆమోదించుటకు/తిరస్కరించుటకు గ్రామ పంచాయతీకి పూర్తి అధికారం కలదు).

సం/- ఎస్. **చెన్నకేశవరావు,** పంచాయతీ కార్యదర్శి

గ్రామపంచాయతీ, గన్నవరం

స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్‌లో ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పెదన : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని శనివారం బస్టాండ్ సెంటర్లో ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ప్రారంభించారు. తొలుత మానవహారం నిర్వహించి చేపల మార్కెట్ మరియు పరిసర ప్రాంతాలను చీపిరి చేతపట్టి ఆయన పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూపెదన పరిసర ప్రాంతాలను ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని రాష్ట్రాన్ని క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మన్నెం గోపాలరావు, టిడిపి నాయకులు వాహెబ్ ఖాన్, హమీదుళ్ల, బెజవాడ నాగరాజు, ఖుర్షిద్ బేగం సచివాలయ సిబ్బంది నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

స్వచ్ఛ తాడిగడప మున్సిపాలిటీ మనందరి ధ్యేయం: కమిషనర్

విశాలాంధ్ర -పెనమ లూరు: ప్రజా సంక్షేమానికి ప్రభుత్వ ఆలోచనకు స్వచ్ఛ తాడిగడప మున్సిపాలిటీ మనందరి ధ్యేయం అని కమిషనర్ ప్రసాద్ అన్నారు. శనివారం ఉదయం పోలీస్ స్టేషన్ నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించి స్వచ్ఛ ప్రతిజ్ఞ చేశారు. ప్రభుత్వ స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ లో భాగంగా ఈరోజు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ సిబ్బంది, ప్రజలు అధికారులు ఐకమత్యంతో స్వచ్ఛ తాడిగడప మున్సిపాలిటీకి కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు. కాగా ఒక కిలోమీటరు కూడా సాగని ర్యాలీ ఎంత మందికి అవగాహన కల్పిస్తారని, తూతూ మంత్రంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

సాయికి తుర్లపాటి స్మారక అవార్డు

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్: సంఘ సేవ కులు, సామాజిక కార్యకర్త జెఎస్‌టి సాయికి పద్మశ్రీ తుర్లపాటి కుటుంబరావు స్మారక అవార్డు ప్రధానం జరిగింది. తెలుగు కళావాహిని, జి ఆర్ కె పోలవరపు సాంస్కృతిక సమితి, శ్రీ కళాభారతి, కృష్ణ కళాభారతి సంయుక్త ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం కౌతా పూర్ణానందం కళావేదికపై తుర్లపాటి వర్ధంతి సభ జరిగింది. చింతకాయల చిట్టిబాబు పర్యవేక్షణ చేశారు. టిడిపి సీనియర్ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య సభను ప్రారంభించగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్, ప్రత్యేక ఆహ్వానితులుగా అంబటి మధుమోహనకృష్ణ, మార్క్సిస్టు పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు సిహెచ్ బాబూరావు, ఏపి ఎడిటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వివిఆర్ కృష్ణంరాజు తదితరులు పాల్గొని ప్రసంగ విన్యాసధారి తుర్లపాటి అని, అసాధారణ వ్యక్తి అయినా సాధారణంగా కనిపిస్తూ అందరిని నవ్వుతూ పలకరించే గొప్ప వ్యక్తి తుర్లపాటి అని అన్నారు. సమయపాలన తెలిసిన మహోన్నతుడు అని అన్నారు. పద్మశ్రీ తెచ్చుకున్న మొదటి పాత్రికేయుడు తుర్లపాటి అని అన్నారు. అదే వేదికపై గాయనీ గాయకులు స్వాతి, అయ్యప్పన్, కామేష్, సోనీలు పాడిన పలు చిత్రాలలో గీతాలు శ్రోతలను పరవశింప చేసింది.

ఎన్టీఆర్‌కు ఘన నివాళి

విశాలాంధ్ర - గుడివాడ : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, గిడ్డంగుల సంస్థ రాష్ట్ర చైర్మన్, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. నాగవరప్పాడు వంతల వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం గుడివాడ పట్టణ పురవీధుల్లో వందలాదిమంది టిడిపి నాయకులతో అభిమానులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ స్టేడియం వద్ద ఉన్న నందమూరి తారకరామారావు కాంస్య విగ్రహం వద్దకు చేరుకొని విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. తదుపరి ఎన్టీఆర్ ఇండోర్ స్టేడియంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము రక్తదానం చేసి, అన్నక్యాంటీన్‌లో పేదలకు అన్నదానం, పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా సి.యం చంద్రబాబు నాయకత్వంలో ప్రజల మంచి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తాన్నారు. వెంటిలేటర్ పై ఉన్న రాష్ట్రానికి జవసత్వాలు తీసుకొచ్చేందుకు ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ కష్టపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు బూరగడ్డ శ్రీకాంత్, నాయకులు దింట్యా రాంబాబు, వాసే మురళీ, పెద్ద ఎత్తున టిడిపి, జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

హెల్మెట్ ధారణ తప్పనిసరి

విశాలాంధ్ర -పమిడిముక్కల: ప్రతి ఒక్కరూ రహదారి నిబంధనలు పాటిస్తూ.. ఎదురుగా వచ్చే వారిని గమనిస్తూ ప్రయాణించాలని ద్విచక్ర వాహనదారులు తప్పక హెల్మెట్ ధరించాలని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార రాజా అన్నారు. శనివారం ప్రాంతీయ రవాణా కార్యాలయం లో "రహదారి భద్రతా వారోత్సవాలు" లో భాగంగా నూతన డ్రైవింగ్ లైసెన్స్ లు పొందిన వారికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వర్ల మాట్లాడుతూ ప్రయాణ అర్హత సాధించటం తో పాటు డ్రైవింగ్ ఎంత జాగ్రత్తగా చేశామన్నదే ముఖ్యమన్నారు. అజాగ్రత్త డ్రైవింగ్ తో కుటుంబాలను అధోగతి పాలు చేయవద్దని, అధికారులు చెప్పిన నియమం, నిబంధనలు పాటించాలని మీ పొరపాటు, కుటుంబానికి గ్రహపాటు కారాదని సూచించారు.రవాణా శాఖాధికారి టి.వి.ఎస్. సుబ్బారావు మాట్లాడుతూ వాహనం నడిపేవారు తప్పకుండా లైసెన్స్ పొందియుండాలని, మైనర్లు కు వాహనాలు ఇచ్చి ఇబ్బందులు తెచ్చుకోవద్దని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పక ధరించాలని అధికారులు తనిఖీ సమయంలో వాహనానికి సంబంధించిన పత్రాలు చూపాలని లేకపోతే చట్ట రీత్యా జరిమానాలు విధిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ రవాణా శాఖాధికారి అయేషా బేగం, సిబ్బంది, లైసెన్సు పొందిన అభ్యర్థులు పాల్గొన్నారు.

పరిశుభ్రతతో ఆరోగ్యాన్ని కాపాడుకుందాం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్: మన ఇంటిని ప్రతిరోజు పరిశుభ్రంగా ఎలా ఉంచుకుంటామో అలాగే పరిసరాలను అంతకంటే ఎక్కువ పరిశుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యతని రాష్ట్ర ప్రభుత్వ విప్ బోండా ఉమామహేశ్వరరావు తెలిపారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నగరంలోని 64 వార్డుల్లో శనివారం స్వచ్ఛత దివస్‌ను నిర్వహించారు. సెంట్రల్ నియోజకవర్గం పరిధిలో ప్రభుత్వ విప్ బోండా, పశ్చిమ నియోజకవర్గం భీమనవారి పేటలో నగర మేయర్ భాగ్యలక్ష్మి, మారుతి కో-ఆపరేటివ్ కాలనీలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు పాల్గొని పరిసరాలను పరిశుభ్రపర్చారు. స్వచ్ఛత దివస్ సందర్భంగా నగర పరిశుభ్రతకు ప్రతిజ్ఞ చేసి నిత్యం వ్యర్థాలు ఉండే ప్రదేశంలో రంగులు వేసి ఆహ్లాదకరంగా తీర్చిదిద్దారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వచ్ఛతపై ప్రజలను చైతన్యపరుస్తూ పరిశుభ్రతకు కట్టుబడి ఉండేలా చేయాలన్నారు. ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతోనే నగరాన్ని ప్రగతిశీల, శుభ్రమైన నగరంగా మార్చగలమని, ఈ కార్యక్రమం మన సామాజిక బాధ్యతను గుర్తు చేస్తుందన్నారు. దోమల నివారణకు ఏలూరు కాలువలో ఎమెల్ ఆయిల్ స్ప్రే చేసినట్లు తెలిపారు. మేయర్ మాట్లాడుతూ స్వచ్ఛత మన అందరి బాధ్యతని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా నగరాన్ని స్వచ్ఛమైన నగరంగా తీర్చిదిద్దాలన్నారు. నగరపాలక సంస్థతో సహకరిస్తూ వ్యర్థాలను కేవలం చెత్తబుట్టలోనే వేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఎమ్మెల్యే గద్దె మాట్లాడుతూ మన ఆరోగ్యం, మన పిల్లల భవిష్యత్తుకు శుభ్రతను మన దైనందిన జీవితంలో భాగం చేసుకుని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచటం వల్ల ఆయురారోగ్యాలతో ఉండొచ్చన్నారు. భావితరాలకు మనం ఇవ్వగలిగేది ఏదైనా ఉందంటే అది కేవలం స్వచ్ఛతతో కూడిన పరిశుభ్రమైన నగరమన్నారు. వీఎంసీ ఇంచార్జ్ కమిషనర్ డా. చంద్రశేఖర్ మాట్లాడుతూ నగరంలోని 64 వార్డుల్లోను విస్తృతంగా స్వచ్ఛత దివస్‌ని నిర్వహించి 286 సచివాలయాల పరిధిలో కూడా నిత్యం వ్యర్థాలు పేరుకుపోయే ప్రదేశాలను పరిశుభ్రపర్చి అందంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. డ్రైయినేజీలో పేరుకుపోయిన నగరంలో నిత్యం వచ్చే డెబ్రీస్, చెట్ల వ్యర్థాలు ప్రతి సచివాలయం పరిధిలో సిబ్బంది ప్రజల సహకారంతో తొలిగించి పరిశుభ్రపరుస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ చైతన్యకుమార్, కార్పొరేటర్ అపర్ణ, జోనల్ కమిషనర్ ప్రభుదాస్, పీవో వెంకటనారాయణ, ఎఎంహెచ్‌వో డా.బాబుశ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎన్టీఆర్ ఆశయం సాధనకు పని చేద్దాం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర -పెనమలూరు: మండలంలో వాడవాడలా వీరాభిమానం పొంగింది, ప్రజలందరూ ఐకమత్యంతో ఎన్టీఆర్‌కు ఘన నివాళులు అర్పించారు. స్థానిక శాసన సభ్యులు బోడే కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి పలువురు నాయకులు కార్యకర్తలు రక్తాన్ని అందజేశారు. గ్రామగ్రామాన ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలను శుభ్రం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే స్థానిక ప్రజలతో మమేకమయ్యారు. ఎన్టీఆర్ ఆశయం సాధనకు కట్టుబడి మనందరం పని చేద్దామని పిలుపునిచ్చారు. యనమలకుదురులో రాష్ట్ర నాయకులు వెలగపూడి శంకర్ బాబు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

బొప్పన ఆధ్వర్యంలో చేయూత

విశాలాంధ్ర-ఏ కొండూరు: ప్రముఖ ప్రవాస భారతీయుడు బొప్పన మహినాథ్ ఆధ్వర్యంలో ఏ కొండూరు మండలం చీమలపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు వర్ధంతిని పురస్కరించుకొని ఇస్త్రీ బండ్లు పంపిణీతో పాటు పెద్దా తండా గ్రామ పంచాయతీలో 12 నిరుపేద కుటుంబలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి తిరువూరు నియోజక వర్గ శాసన సభ్యులు కొలికపూడి శ్రీనివాస రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లడుతూ ప్రవాస భారతీయుడు ఆయన మహినాథ్ గ్రామ అభివృధికి తన సొంత నిధులు వెచ్చించడం హర్షించదగ్గ విషయమన్నారు. సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గెలుపుకు మహినధ్ కృషి అభినదించ వలసిన విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు గడ్డి కృష్ణా రెడ్డి, అన్నే వెంకట రవి కుమార్ చౌదరి, న్యాయంపల్లి రామకృష్ణ, డి సి కమిటీ చైర్మన్ కఠారి కోటేశ్వర రావు, వనపర్ల డేవిడ్ రాజు మోర్ల తిరుపతి రావు సాధం నరసింహ యాదవ్ బెజవాడ శంకర్ పి అంజి, బి గోపిరాజ్ పెద్ద తండా సర్పంచ్ డి లక్ష్మీ రంగారావు బి. భీమ షేక్ ఆదామ్ షరీఫ్ పార్టీ ముఖ్యనేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వచ్ఛతే గ్రామాభివృద్ధి కి బాట

విశాలాంధ్ర - పమిడిముక్కల: స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం చోరగుడిలో అందరి సహకారంతో అమలు చేద్దామని సర్పంచ్ కందిమళ్ళ పూర్ణ కుమారి అన్నారు. శనివారం చోరగుడిలో సదరు కార్యక్రమంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరి సహకారం తో చోరగుడి గ్రామానికి "మంచి పరిపాలన"(గుడ్ గవర్నెన్స్)కి కేంద్రం అవార్డు ప్రకటించిందని దీనితో ఆరు అవార్డులు అందుకున్నామన్నారు. ప్రజలు అందరూ తమ నివాసాలు, రహదారులు పరిశుభ్రతగా ఉంచాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి టి.వి.రమణ, తెదేపా నాయకులు కె.సుబ్రమణ్యేశ్వర రావు, సిబ్బంది పాల్గొన్నారు.

అనుమతి లేని ప్రాంతాల్లో వ్యర్థాలు వేస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : అనుమతి లేకుండా బహిరంగ ప్రదేశాలు, రోడ్ల వెంట వ్యర్థాలు వేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రస్తుతం ఉన్న గార్బేజ్ పాయింట్స్‌ను తొలగించి ఆయా ప్రాంతాల్లో సిసి కెమెరాలు, సిబ్బందిని నిఘా ఉంచి వ్యర్థాలను పడవేసే వారిని గుర్తించి జరిమానాలను విధించాలని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ్ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం కలెక్టర్ విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి-జక్కంపూడి రోడ్డులో అనాధికార గార్బేజ్ పాయింట్స్‌లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ్ దివస్ కార్యక్రమం ద్వారా పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమానికి అధిక ప్రాధాన్యతనిచ్చి జిల్లాను కాలుష్య రహితంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా రోడ్ల వెంట అనాధికరంగా వ్యర్థాలు వేయటం వల్ల దుర్గంధం, అంటు రోగాలు ఏర్పాడుతున్నాయన్నారు. గ్రామ పంచాయతీ, మున్సిపల్ అధికారులు జివిపిపై ప్రత్యేక దృష్టి పెట్టి వారం రోజుల్లోపు వాటిని తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీపీవో లావణ్యకుమారి, డీపీఆర్వో రాఘవన్ , డిఆర్‌డిఏ పిడి శ్రీనివాసరావు, తహశీల్దార్ సుగుణకుమారి, యంపిడివో విగ్నేష్, పంచాయతీ సెక్రటరీ స్వరూప రాణి పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం

విశాలాంధ్ర- తెనాలి : తెనాలి పురపాలక సంఘం ఆధ్వర్యంలో శనివారం చినరావూరులోని సత్యనారాయణ పార్కు వద్ద స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్నలు పాల్గొన్నారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా రోడ్లు ఊడ్చి పరిసరాలను శుభ్రం చేశారు. వారు మాట్లాడుతూ తెనాలి సాకారమే లక్ష్య ంగా ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలని సూచించారు. ప్రతి నెల 3వ శనివారం స్వచ్ఛతా దివస్ కార్యక్రమం నిర్వహిస్తామని పేర్కొ న్నారు. ప్రభుత్వ కార్యక్రమాలలో ప్రజలందరూ భాగ స్వామ్యులు కావాలని పిలుపు నిచ్చారు. అనంతరం పార్కు వద్ద ప్రదర్శన నిర్వహించి స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీపతి రావు, డా.కారుమూరు హెలెన్ నిర్మల, మున్సిపల్ సిబ్బంది, నగర దీపికలు తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని 19,20 వార్డులలో ప్రత్యేక శానిటేషన్ స్పెషల్ డ్రైవ్‌ని ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక నిర్వహించారు. పారిశుద్ధ్య నిర్వహణను పరిశీలించారు. ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక

మాట్లాడుతూ వార్డులలోని వీధులలో పలు చోట్ల డ్రైనేజ్‌లలో తిని పడేసిన బిర్యాని ప్యాకెట్లు, పాలిథిన్ కవర్లు, తాగేసిన మందు బాటిల్స్ ఉండటాన్ని చూసి ఆక్షేపణ వ్యక్తం చేశారు. పారిశుద్ధ్య నిర్వహణలో మున్సిపల్ అధికార యంత్రాంగం పటిష్టమైన చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో ప్రజలు కూడా పారిశుద్ధ్య నిర్వహణలో తమవంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ అధికా రులు, సచివాలయ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: జిల్లా టీడీపీ కార్యాలయంలో : శనివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు , మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి కార్యక్రమము జిల్లా టిడిపి అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు, మొహమ్మద్ నసీర్, గల్లా మాదవి, మాజీ శాసనమండలి సభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు జంగా కృష్ణ మూర్తి, ఏపీ ఇండ్రస్టియల్ డెవలప్మెంట్ చైర్మన్ డేగల ప్రభాకర్ తదితరులు హాజరై ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

మంగళగిరి: ఎమ్మెస్సెస్ భవన్‌లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి, బస్టాండ్ వద్ద ఉన్న ఎన్టీఆర్, ఎమ్మెస్సెస్ కోటేశ్వరరావు విగ్రహాలకు రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావులు, టీటీడీ సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అమరావతి: ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని మండల కేంద్రమైన అమరావతితో పాటు, మండలంలోని వివిధ గ్రామాలలో టీడీపీ శ్రేణులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

పెదకాకాని: పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి, పెదకాకాని గ్రామం సెంటర్లో వున్న ఎన్టీఆర్ విగ్రహనికి పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ పూల మాలలు వేసి ఘన నివాళలర్పించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తాడేపల్లి: తాడేపల్లి కుంచనపల్లి టిడిపి మండల కార్యాలయంలో మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి టిడిపి, జనసేన, నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గుండిమెడ స్కూల్ సెంటర్‌లో కొమ్మారెడ్డి కిరణ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్ర పటానికి టీడీపి నాయకులు నివాళులు అర్పించారు.

మాచర్ల: మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని ఆ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి హాజరై ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలతో ఘన నివాళులర్పించారు. కజ్జం సైదయ్య, వజ్రం నాయక్, మంజుల వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు చారి తదితరులు పాల్గొన్నారు.

నరసరావుపేట: నరసరావుపేట నియోజకవర్గం పరిధిలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 29వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమలలో నరసరావుపేట ఎమ్మెల్యే డా.చదలవాడ అరవింద బాబు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. రక్తదాన శిబిరాలను అన్నదాన కార్యక్రమలు ఏర్పాట్లు చేసిన నాయకులను అభినందించారు.

దాచేపల్లి: ఎన్టీఆర్ బలహీన వర్గాల ఆశాజ్యోతి అని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నగర పంచాయతీ సహా గ్రామీణ మండలంలో పార్టీ శ్రేణులు వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. దాచేపల్లి, నారాయణపురం, నడికూడిలో ఏర్పాటు చేసిన పలు సభల్లో ఎమ్మెల్యే యరపతినేని మాట్లాడారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. పలు చోట్ల పులిహొరతో పాటు అన్నదానం ఏర్పాటు చేశారు.

రెంటచింతల: పార్టీ స్థాపించి 9 నెలలోనే సీఎం పదవి అలంకరించి తెలుగు జాతి సత్తాను ప్రపంచానికి తెలియజేసిన గొప్పనేత ఎన్టీఆర్ అని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా రెంటచింతలలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలదండ వేసి నివాళులర్పించారు. టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు చపారపు అబ్బిరెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ గొంటు సుమంత్‌రెడ్డి, రామకృష్ణ పాల్గొన్నారు.

పెదకూరపాడు: పట్టుదలకు క్రమశిక్షణకు మారుపేరైన ఎన్టీ రామారావు అని ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. అచ్చంపేట మండల పరిధిలోని రుద్రవరం గ్రామస్తుల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు కాంస్య విగ్రహాన్ని ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, జిల్లా పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్‌లతో కలిసి ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఘనంగా ప్రారంభించారు. పెదకూరపాడులో జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి పెద్దకూర పాడు మండల పార్టీ అధ్యక్షులు అర్తిమల్ల రమేష్, గ్రామ పార్టీ అధ్య క్షుడు చెన్నుపాటి బుల్లిబాబు పార్టీ శ్రేణులు నిర్వహించాయి.

దుర్గి: మండల వ్యాప్తంగా తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్ 29వ వర్ధంతి కార్యక్రమాన్ని కూటమి నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా దుర్గి బస్టాండ్ సెంటర్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి మండల పరిషత్ అధ్యక్షులు యేచూరి సునీత సాయి శంకర్, పలువురు కూటమి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

కలెక్టరేట్‌లో 'స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్'

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ప్రభుత్వ ఆదేశాల మేరకు 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్' కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ తేజ, డీఆర్వో షేక్ ఖాజావలితో కలసి కలెక్టరేట్ ప్రాంగణంలో చెత్త, వ్యర్థాలను తొలగించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులచే వారి వారి కార్యాలయాలను శుభ్రపరచుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఆర్డిఓ శ్రీనివాసరావు, జడ్పీ సీఈఓ జ్యోతిబసు, పీడీ డీఆర్డీఏ విజయలక్ష్మి, పీడీ డ్వామా శంకర్, పీడీ హౌసింగ్ ప్రసాద్, మత్స్య శాఖ డిడి గాలిదేముడు, జిల్లా వ్యవసాయ అధికారి నున్న వెంకటేశ్వర్లు, డీటీసీ సీతారామిరెడ్డి, డిస్ట్రిక్ట్ మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ షేక్ మహబూబ్ షరీఫ్, డీపీఓ బీవీ నాగసాయి కుమార్, జిల్లా అగ్నిమాపక శాఖాధికారి శ్రీనివాస రెడ్డి, జిల్లా ఖజానా, ఐసిడీఎస్ పీడీ ఎం.ఉమాదేవి, జిల్లా పౌర సరఫరాల సంస్థ జనరల్ మేనేజర్ లక్ష్మీ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్‌శాఖ జిల్లా రిజిస్ట్రార్ డి.శైలజ పాల్గొన్నారు.

జర్నలిస్టును బెదిరింపులకు పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

విశాలాంధ్ర-మాచర్ల: విధి నిర్వహణలో భాగంగా సమాచారాన్ని సేకరిస్తున్న ఓ న్యూస్ ఛానల్ విలేకరి పై భూకబ్జాదారులు చంపుతామని బెదిరించి దాడికి యత్నించిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని శనివారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు అందింది. వివరాల ప్రకారం మండలంలోని ఎయిర్ పోర్టు సమీపంలో 2019-24 సంవత్సరాల మధ్యలో దొడ్డ చిన పెద్దిరాజు, మాధవరపు చంద్రశేఖర్ లు వందల ఎకరాలు ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని పట్టాలు పొందారన్న వైనాన్ని వెలుగులోకి తీసుకొచ్చేందుకు జర్నలిస్టు సమాచారాన్ని సేకరించడం జరిగింది. విషయాన్ని తెలుసుకున్న పెద్దిరాజు, చంద్రశేఖర్ లు, అతనిపై కక్ష పెంచుకొని దారి కాచి ఆర్టీసీ గ్యారేజ్ సమీపంలో ద్విచక్ర వాహనంపై వస్తున్న జర్నలిస్టును వెంబడించి రాడ్లతో దాడి చేసేందుకు ఉపక్రమించారని, అది గమనించిన అతను తృటిలో తప్పించుకొని ప్రాణాపాయ స్థితి నుండి బయట పడటం జరిగిందని, ఫోన్ చేసి నిన్ను చంపేస్తాం. నీకు దిక్కున్న చోట చెప్పుకో అనడమే గాక, తాను మాజీ నక్సలైట్ నని బెదిరింపులకు పాల్పడినట్టు ఫిర్యాదు చేశారు. విషయంపై జర్నలిస్ట్ యూనియన్ నాయకులు స్పందించి రిపోర్టర్‌కు న్యాయం చేయాలని, బెదిరింపులకు పాల్పడిన ఇరువురిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

జీవన విధానంలో స్వచ్ఛత అనేది భాగం కావాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్' అనేది ప్రజల జీవన విధానంలో భాగం కావాలని, శుభ్రత అనేది ప్రజల ఆలోచనలకు ప్రతిరూపం కావాలని సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ శనక్కాయల ఉమా శంకర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం కొత్తపేట శివాలయం వెనుక ఉన్న అహల్య హాస్పిటల్ నందు 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్' కార్యక్రమం జరిగింది. 2047లో వికసిత్ భారత్‌లో స్వచ్ఛత అనేది ప్రధానమని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మున్నం సుష్మ, డాక్టర్ సింధూర, హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అత్తోట హార్డీకి సత్కారం

విశాలాంధ్ర-తెనాలి : యువ ప్రతిభావంతుడు అత్తోట హార్డీ ఇటీవల ఢిల్లీలో నిర్వహించిన యూసీమాస్ అంతర్జాతీయ పోటీలలో ఛాంపియన్‌గా నిలిచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పేరు ప్రతిష్టలు తీసుకువచ్చారని రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ అభినందించి ఘనంగా సత్కరించారు. గౌతమ్ గ్రాండ్ హోటల్లో శని వారం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మంత్రి నాదెండ్ల మనోహర్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ హార్డీ తన నిరంతర కృషి, అంకితభావం ద్వారా యూసీమాస్ ఇంటర్నేషనల్, నేషనల్ ఛాంపియన్‌షిప్స్‌లో విజయాలు సాధించి లెవల్ ఏ2 కేటగిరిలో అనేక క్లిష్టమైన గణిత సమస్యలను వేగంగా, ఖచ్చితంగా పరిష్కరించి తన ప్రతిభను ప్రదర్శించాడన్నారు. చిన్న వయస్సులోనే ఎంతో గొప్ప విజయాలు సాధించడం అతని కృషి, పట్టుదల నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తు ందన్నారు. భవిష్యత్తులో కూడా హార్డీ మరింత విజయాలు సాధించాలని కోరారు. హార్డీ విజయానికి సహకరించిన తెనాలి శాఖ ప్రతినిధులు వోగేటి సుధ, మాధవలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. హార్డీ తల్లిదండ్రులు అత్తోట ప్రమోద్‌కుమార్-జ్యోతిలను అభినందించారు. కార్యక్రమంలో తెదేపా ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు అత్తోట శరత్‌బాబు, నలుకుర్తి రమేష్, వదనం తదితరులు పాల్గొన్నారు.

మాచర్లలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్

విశాలాంధ్ర-మాచర్ల: స్వచ్ఛ మాచర్ల కోసం అందరూ పాటుపడాలని మాచర్ల మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు, కమిషనర్ ధూళిపాళ్ల వేణుబాబు కోరారు. "స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్" కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలో ర్యాలీ నిర్వ హించారు. కార్యక్రమాన్నుద్దేశించి కమిషనర్ వేణుబాబు మాట్లాడుతూ అధికారు లంతా కలిసి పనిచేయాలని, స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ నినాదాన్ని సాకా రం చేయాల న్నారు. ప్రజలు చెత్తను వీధులలో నిర్దేశించిన డంపింగ్ బాక్స్ ల లోనే వెయ్యాల న్నారు. ప్రతినెల మూడవ శనివారం నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి అధికా రులు, ప్రజలు అంతా హాజరు కావాలని కోరారు. మెప్మా అధికారి రాజ శేఖర్, డి ఈ షేక్ సుభాని, ఆర్ఐ వెంగయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సౌత్ జోన్ పోటీలకు ఏఎన్‌యూ మహిళా క్రికెట్ జట్టు

విశాలాంధ్ర-మంగళగిరి : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం మహిళా క్రికెట్ జట్టు సౌత్ జోన్ క్రికెట్ పోటీలకు సన్నద్ధమవుతోంది. ఈ నెల 23వ తేదీ నుంచి 28వ తేదీ వరకు మైసూర్‌లో జరిగే ఈ పోటీలకు జట్టును ఎంపిక చేసినట్లు వ్యాయామ విద్య డైరెక్టర్ ప్రొఫెసర్ పీపీఎస్ పాల్ కుమార్ తెలిపారు. విశ్వవిద్యాల యం ఏర్పాటు దగ్గర నుంచి ఇప్పటివరకు మహిళల క్రికెట్ జట్టును ఎంపిక చేయలేదని మొట్టమొదటిసారిగా ఈ ఏడాది ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. ఈ జట్టుకు ఈ నెల 15వ తేదీ నుంచి వర్సిటీలో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తు న్నట్లు చెప్పారు. 20వ తేదీ వరకు జరిగే ఈ శిక్షణ అనంతరం జట్టు మైసూర్ వెళ్లనుం దని పేర్కొన్నారు. జట్టు మేనేజర్‌గా సాధన డిగ్రీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ జె.ప్రేమ్ కుమార్, కోచ్‌గా ఫిరంగిపురంలోని సెయింట్ జేవియర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీ ఫిజికల్ డైరెక్టర్ కె.మోజేస్‌లు వ్యవహరిస్తారని పేర్కొన్నారు. వర్సిటీ నుంచి మహి ళల జట్లను ఎంపిక చేయటం పట్ల వీసీ ఆచార్య కె.గంగాధరరావు, రెక్టర్ ఆచార్య కె.రత్న షీలామణి, రిజిస్ట్రార్ జి.సింహాచలంలకు ధన్యవాదాలు తెలియజేశారు.

ఘనంగా త్యాగరాజ స్వామి ఆరాధన ఉత్సవం

విశాలాంధ్ర-వినుకొండ : నాద బ్రహ్మ ప్రముఖ వాగ్గేయ కళాకా రులు, నాదోపాసన ద్వారా భగవం తుని చేరిన రామ భక్తులు, కర్ణాటక సంగీత విద్వాంసులు శ్రీశ్రీశ్రీ త్యాగరాజ స్వామి వారి 178 వ ఆరాధన ఉత్సవం, వినుకొండ నిర్వహణలో శ్రీ కోదండరామ స్వామి వారి ఆలయ ఆవరణలోని శ్రీ త్యాగరాజ స్వామివారి గుడి వద్ద వైభవంగా నిర్వహిం చారు. ముందుగా ఉదయం శ్రీత్యాగరాజ స్వామివారి ఆలయం నుండి పుట్టాబత్తుని ఆంజనేయస్వామివారి గుడి, మెయిన్ బజార్, బోసు బొమ్మ సెంటర్ వీధుల గుండా పూలమాలతో అలంకరించిన శ్రీరామచంద్ర స్వామి, శ్రీ త్యాగరాజ స్వామి, భరతమాతల చిత్రపటాలను దేవాలయ ధర్మకర్తలు చందలూరి కొండలు, చంద లూరి సుబ్బారావు కుమారులు తాండవ కృష్ణ మరియు వారి కుటుంబ సభ్యులు చేతబూనగా వివిధ సత్సంగ సభ్యుల, పరిషత్ కార్యకర్తల, భక్తులభజనలు, కీర్తన లతో నగర సంకీర్తన నిర్వహించారు. తదుపరి దేవాలయ అర్చకులు చంటి అభిషేక పూజాదికాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా త్యాగరాజ స్వామి వారి జీవిత విశేషాలను ఆలయ నిర్వహణ- ఉత్స వాలు వైభవంగా జరిగే విధంగా ఒక శాశ్వత ప్రణాళిక ఆవశ్యక˘తను విశ్వ హిందూ పరిషత్ పల్నాడు జిల్లా అధ్యక్షులు భాగవతుల రవికుమార్, శంకర సత్సం గం నిర్వాహకులు తెలగంశెట్టి పావని, పట్టణ పురోహితులు ఎడవల్లి శ్రీనివాస శర్మలు వివరించారు. సత్సంగాల నిర్వాహకులు శ్రీమతులు నల్లూరి పద్మ, యక్కల పూర్ణిమ, అడ్డగిరి లక్ష్మీ, పెండ్యాల రాజేశ్వరి, కోట మల్లికార్జున, పరిషత్ కార్య కర్తలు కొలిశెట్టి సుబ్బారావు, భవనాసి సాంబ శివరావు, భద్రయ్య, పోలా నరసయ్య, అప్పలరాజ, పోలూరు సత్యానారాయణ, రంగనాయకులు మేడం అశోక్,అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

ఆస్తులు వెనక్కు తీసుకునే చట్టం తేవాలి



విశాలాంధ్ర - వినుకొండ : స్థానిక వెల్లటూరు రోడ్ లోని గుమ్మడి వృద్ధాశ్రమంలో వృద్ధులకు మాజీ శాసనసభ్యులు వీరపనేని యలమందరావు , ఆశ్రమ వృద్ధులకు సంక్రాంతి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలుపుతూ అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆస్ట్రేలియా నుండి ఫోన్లో మాట్లాడుతూ. తల్లిదండ్రులను చూడాల్సిన బాధ్యత ప్రతి బిడ్డ బాధ్యతని, చూడని పక్షాన ఆస్తులను వెనక్కి తీసుకునే చట్టాన్ని స్వాగతిస్తున్నానని వృద్ధులను తన తల్లిదండ్రులుగా భావించి సేవలు చేస్తున్నారని గుమ్మడి దంపతులను ఈ సందర్భంగా అభినందిస్తున్నట్లు ఆస్ట్రేలియా నుండి ఫోన్ ద్వారా తెలిపారు.

మొవ్వ హైస్కూలులో నవోదయ ప్రవేశ పరీక్షలు

విశాలాంధ్ర- కూచిపూడి : మొవ్వ శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ హైస్కూలులో శని వారం నవోదయ ప్రవేశ పరీక్ష లను నిర్వహించారు. మొవ్వ, ఘంటసాల, చల్లపల్లి మండలా ల్లోని 221 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 100 మంది గైర్హాజరు అయ్యారు. దీనితో121 మంది విద్యార్థులు రాసిన ఈ పరీక్షలకుసెంటర్ లెవెల్ అబ్జర్వర్ (సి ఎల్ ఓ) గా వేలేరు లోని జవహర్ నవోదయ విద్యాలయం ప్రతినిధి డాక్టర్ టీవీ నాగరాజు కొనసాగగా సీ.యస్‌గా మొవ్వ శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయులు పి.శివకోటేశ్వరరావు వ్యవహరించారు.

చల్లపల్లిలో ఎన్టీఆర్ వర్ధంతి

విశాలాంధ్ర - చల్లపల్లి : తెలుగుజాతి గర్వించదగ్గ మహనీయుడు ఎన్టీఆర్ అని టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు అన్నారు. శనివారం చల్లపల్లి ఎన్టీఆర్ పార్కు ఆవరణలో నూత నంగా ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ విగ్ర˘హం వద్ద ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం జరిగింది. టీడీపీ సీనియర్ నాయకులు మిక్కిలినేని మధు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కనపర్తి శ్రీనివాసరావు, ఎన్నారై బొబ్బా గోవర్ధన్ జనసేన జిల్లా ఉపాధ్యక్షుడు మత్తి వెంకటేశ్వరరావులు పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. మండల టీడీపీ అధ్యక్షులు మోర్ల రాంబాబు, యాసం చిట్టిబాబు, ఎంపీపీ కోట విజయరాధిక, గ్రామ టీడీపీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నేతలు, జనసేన నేతలు పెద్దఎత్తున పాల్గొన్నారు.పాగోలు, పురిటిగడ్డ, లక్ష్మీపురంలోని ఎన్టీఆర్ విగ్రహాలకు నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పాగోలు, పురిటిగడ్డలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, ఎన్నారై బొబ్బా గోవర్ధన్లు అతిథులుగా పాల్గొని ఎన్టీఆర్ విగ్రహాలకు నివాళులర్పించారు.

20న తెలుగు విశ్వవిద్యాలయంలో న్యాక్ బృందం పర్యటన

విశాలాంధ్ర-కూచిపూడి : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయంకు ఈ నెల20 నుంచి 22 తారీకువరకుమూడు రోజులపాటు న్యాక్ బృందం తెలం గాణ రాష్ట్రంలోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో పరిశీలించ నున్నట్లు రిజిస్ట్రార్ కోట్ల హనుమంతరావు పేర్కొన్నారని ఆ విశ్వవిద్యాలయ పరిధిలోని కూచిపూడి శ్రీ సిద్ధేంద్ర యోగి నాట్య కళా పీఠం ప్రధాన చార్యులు (పూర్తి అదనపు బాధ్యతలు), శ్రీశైలం చరిత్ర సంస్కృతి పరావస్తుశాస్త్ర పీఠం పీఠాధిపతి (ఇంచార్జ్) డాక్టర్ ఎం శ్రీనివాసరావు పేర్కొన్నారు ఈ మూడు రోజులలో ఆ బృందం ఆంధ్రప్రదేశ్లోని కూచిపూడి, శ్రీశైలం, రాజమండ్రి ప్రాంగణాలలో కూడా పరిశీలించే అవకాశం ఉందని ఆయన శనివారం వెల్లడించారు. కూచిపూడి లో నిర్వహించిన సమా వేశంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చింతా రవి బాలకృష్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఏలేశ్వరపు శ్రీనివాసులు, సీనియర్ అసిస్టెంట్ నల్లగుళ్ళ వెంకటేశ్వర రావు, గ్రంథాలయ పాలకులు వైవి ఫణి కుమార్ లతో సమావేశం నిర్వహించి న్యాక్ బృందం కూచిపూడి పీఠాన్ని పరిశీలించడానికి వచ్చినప్పుడు తీసుకో వాల్సిన జాగ్రత్తలపై వివరించామన్నారు.

నరేంద్ర మోడీకి ధన్యవాదాలు

విశాలాంధ్ర-అవనిగడ్డ : ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఉమ్మడి కృష్ణాజిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు శనివారం ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. రాయపూడి విలేకరులతో మాట్లాడుతూ విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు అంటూ విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ వద్దంటూ, లాభాల బాట పట్టించేందుకు జనసేన పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ చేసిన పోరాటాలు, విజ్ఞప్తులకు, ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి ఈరోజు రూ. 11,440 కోట్ల భారీ ప్యాకేజీ ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి 5 కోట్ల ఆంధ్రుల తరపున ప్రధాని నరేంద్ర మోడీ మనస్ఫూర్తిగా జనసేన పార్టీ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నా మన్నారు. ఈ అంశంపై జనసేనాని చేసిన పోరాటానికి, అవనిగడ్డ నియోజకవర్గం జనసేన పార్టీ తరఫున శ్రీ పవన్ కళ్యాణ్ కి కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని చెప్పారు.

కూటమి ప్రభుత్వం రైతాంగాన్ని మోసం చేస్తుంది

విశాలాంధ్ర-అవనిగడ్డ : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులకు జరుగుతున్న అన్యాయం, రైతాంగం సమస్యల గురించి అవనిగడ్డ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త సింహాద్రి రమేష్ బాబు అన్నారు శనివారము తన కార్యాలయంలో విలేకరులతోమాట్లాడుతూఎన్నికల సమయంలో రైతులకు మేలు చేస్తాను అని, రైతులను ఆదుకుంటాను అని, అధికారంలోకి వచ్చాక కూటమి ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని సింహాద్రి అన్నారు. ఎన్నికల ప్రచారంలో రైతు లకు అనేక వాగ్దానాలు చేసి, అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి రైతాంగాన్ని అంచెలు అంచెలుగా మోసం చేస్తూనే ఉందని రైతుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని కల్లబొల్లి మాటలు చెప్పి రైతులకు తీవ్ర అన్యాయం చేస్తుందన్నారు కూటమి ప్రభుత్వంఅధికారం చేపట్టిన నెలరోజులలోపు ప్రత్యేకముగా మన నియోజకవర్గంలో ప్రధాన సమస్య అయిన గత వైసిపి ప్రభుత్వంలో తొలగించిన 22ఏ (చుక్కలు భూము)లను నిషేధిత భూములు జాబితాలో చేర్చి కూటమి ప్రభుత్వం రైతులను మోసం చేసిందన్నారు అక్కడతో ఆగకుండా గతములో రైతులకు ఉండే 9 గంటల ఉచిత విద్యుత్ ఒక గంట తగ్గించి 8 గంటలకు కుదించి, మరలా ఒక గంట తగ్గించి 7 గంటలు మాత్రమే ఇస్తూ రైతుల నుంచి వ్యతిరేకత వస్తున్న విషయాన్ని గమనించి మరొక గంట పెంచి ప్రస్తుతం 8 గంటలు ఉచిత విద్యుత్ ఇవ్వనున్నట్లు చెప్పిన కూటమి ప్రభుత్వం రైతులను అణువు అనూనా మోసం చేస్తుంది అన్నారు. గత వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయంలో రైతులకు ప్రతి ఏటా పంపిణీ చేసిన రైతు భరోసాను పెంచి రైతులకు మరింత మేలు చేస్తామని చెప్పి రైతాంగాన్ని దగా చేసి రైతులకు ఆర్థిక సహాయం చేయకుండా రైతుల నడ్డి విచారన్నారు గత వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయంలో రైతుల వద్ద నుండి రైతులకు సరైన గిట్టుబాటు ధరతో బి.పి.టి ధాన్యమును సుమారు 2,100 రూపాయలు పైనే అధిక ధరతో పొలముల వద్దనే రైతుల వద్ద ధాన్యమును కొనుగోలు చేయగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రస్తుత సంవత్సరము బి.పి.టి ధాన్యమును 1450 రూపాయలు నుండి ఒక వంద హెచ్చు తగ్గులతో కొనుగోలు చేస్తూన్నారని, కూటమి ప్రభుత్వంలో రైతాంగం అర్థికముగా తీవ్ర నష్టపోతున్న విషయాన్ని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం రైతులకు మేలు చేసే వరకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తూనే వుంటుందని ఎన్నికల సమయంలో ఇచ్చిన సుపర్ సిక్స్ హామీలను అమలు చేసేవరకు ప్రజల పక్షాన పోరాటం చేస్తామన్నారు.

అవనిగడ్డ - కోడూరు రోడ్డు నిర్మాణం ఎప్పుడు ?

విశాలాంధ్ర-అవనిగడ్డ : ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు బుద్ధ ప్రసాద్ కోడూరు రోడ్ పనులు పూర్తి చేసి ధన్యవాదములు చెప్పేదెప్పుడా అని యువనేత వైసిపి అభిమాని బడే గౌతం ప్రశ్నించారు శనివారం స్థానిక విలేకరులతో గౌతం మాట్లాడుతూ నాగాయలంక మండలం ఎదురుమొండి - గొల్లమంద రోడ్డు నిర్మాణానికి రూ.13 కోట్ల 45 లక్షలు మంజూరైనట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పవన్ కళ్యాణ్ కి ధన్యవాదములు తెలుపుతూ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తన కుటుంబ సభ్యుల ప్రభావానికి పూర్తిగా అధ్వానంగా తయారైన అవనిగడ్డ - కోడూరు రోడ్డు సమస్యను బుద్ధ ప్రసాద్ మరియు జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించి సమస్యను వీడియో తీయించి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ దృష్టికి వెదురు మొండి రహదారి రీతిలోనే ఎందుకు తీసుకెళ్లలేదు అని ప్రశ్నించారు ఒకవేళ జిల్లా కలెక్టర్ కోడూరు రోడ్ను కూడా వీడియో తీయించి పవన్ కల్యాణ్ దృష్టికి ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ మరి కోడూరు రోడ్ మోక్షమెప్పుడని వైసీపీ యువనేత గౌతమ్ అడిగారు.